# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 26, డిసెంబర్ 2024 16 పేజీలు


## ముఖ్యమంత్రిని కలిసిన నరేందర్ రెడ్డి



2లో...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని,బుధవారం హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్“ డాక్టర్.వి.నరేందర్ రెడ్డి కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి



2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త; రోగులు చికిత్సల కోసం ఎన్నో ఆశలు పెట్టుకొని వైద్య చికిత్సలు నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తుండగా కొందరు వైద్యులు ఇలాంటి కనికరం లేకుండా అనవసర పరీక్షలు తో పాటు సిటీ, ఎమ్మారై, స్కానింగ్ ల పేర్లతో పరీక్షలు చేస్తూ అవసరం లేకున్నా ఆసుపత్రులలో ఉంచుకుంటూ అధిక మొత్తంలో డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువు రు రోగులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- అనవసర పరీక్షలు సిటీ, ఎమ్మారై స్కానింగ్‌లు
- ఏర్పాటు చేయని ఫీజుల బోర్డులు, అధిక ఫీజుల వసూళ్లు
- సూపర్ స్పెషాలి హాస్పటల్ అంటూ అధిక బాదుడు
- అప్పులు చేసి బిల్లులు కడుతున్న రోగులు
- వైద్యులు మారిన బోర్డులపై పేర్లు మారని వైనం
- ఆస్పత్రులలో వైద్యులు మారిన వైద్య శాఖ కార్యాలయంలో మారని ఫైళ్లు
- ఆస్పత్రులు అనుమతులు ఒక రకం నిర్వహించేది మరోరకం
- వైద్యుల పేర్లు ప్రభుత్వ ఆస్పత్రులలో.. విధులు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులలో..
- తనిఖీలు చేస్తున్న వైద్య శాఖ అధికారులు
- ఎలాంటి మార్పురాని అనేక ఆసుపత్రులు




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, తాటిపర్తి రాంచంద్ర రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ దరూర్ క్యాంప్ లో గోవింద్ పల్లె చింతకుంట చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారుక్రైస్తవ సోదర సోదరీమనులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితర హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## నిఘా లోపమా? నిర్లక్ష్యమా? అస్తవ్యస్తమా?



ప్రజా పాలన దరఖాస్తు రశదు

జీపి / వార్డ్ కోడ్: 4 దరఖాస్తు సంఖ్య: 6/24

శ్రీ / శ్రీమతి [illegible] తండ్రి / భర్త పేరు: [illegible] గారి నుండి

మహాలక్ష్మీ పథకం: ✓ రైతు భరోసా పథకం: ✓ ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓

గృహ జ్యోతి పథకం: ✓ చేయూత పథకం: ✗ కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది.

గ్రామం / మున్సిపాలిటీ: [illegible] అధికారి సంతకం:

వార్డు నం.: 4 పేరు: [illegible]

మండలం: [illegible] హోదా: School Assistant

జిల్లా: [illegible] ముద్ర:

తేదీ: 30/12/23

ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

2 లో..

- ఆన్‌లైన్ నమోదుకు ప్రైవేట్ ఆపరేటర్లే దిక్కా?
- ఇష్టారాజ్యంగా ప్రజాపాలన దరఖాస్తు ఆన్‌లైన్
- బాధ్యులు ఎవరు ? బాధితులకు న్యాయం జరిగేదెలా

చిగురుమామిడి, ప్రభాతవార్త : దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించలేని సందంగా మారింది చిగురుమామిడి మండల ప్రజల వెతలు. ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంతో పేదప్రజల్లో నిండిన సంతోషాన్ని కొద్ది రోజుల్లోనే ఆవిరి చేసింది.

## పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందేహం

- రిజర్వేషన్ల కోసం ఆశావాహుల ఎదురుచూపు
- ప్రభుత్వం బీసీ గణన ప్రకారం రిజర్వేషన్ ఇస్తుందా..?
- కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ పై ఆశావాహుల సందేహం
- మండలంలో 24 గ్రామపంచాయతీలు

కొడిమ్యాల, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై ఎటువంటి పూర్తి ప్రకటన చేయకపోవడంతో రాష్ట్రంలోని జిల్లాలలో, మండలాలలో పంచాయతీ ఎన్నికలపై రిజర్వేషన్లపై సందేహం నెలకొంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది.




2 లో..

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందేహం

మొదటి పేజి తురువాయి..

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రకటించడంతో జాబితా అందుకున్న ఔత్సాహికులు రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో నిలవాలని జాబితా పరిశీలనలో నిమగ్నమయ్యారు. పాత రిజర్వేషన్ల ప్రకారం అయితే ఎవరు ఎక్కడ పోటీ చేయాలని.. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు కావాలంటే రిజర్వేషన్లలో మార్పులు చేయాలి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పలు విధాల చర్చలు చేస్తూ బీసీ గణన చేసి అనంతరం రిజర్వేషన్లు ప్రకటించే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. కొత్త రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎక్కడ పోటీ చేయాలనే సందేహంలో ఏది అనుకూలం, అనుకూలం కానిది ఏది అని వాటిపై దృష్టి సారించి తమ అనుచరులు, కార్యకర్తలతో చర్చలు చేస్తున్నారు. ఇంకా రిజర్వేషన్లపై సరైన సమాచారం లేక దూకుడుగా ప్రవర్తించలేకపోతున్నారు. ఇప్పటికే సర్పంచ్, ఎంపిటీసీ, జెడ్పిటిసిల పదవి కాలం ముగియడంతో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఉన్నాయి. ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి పనులు మరియు పారిశుద్ధ్య పనుల సమస్యల పరిష్కారం దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం ముందుకు తీసుకొస్తుందని ఎన్నికలు జరుపుతుందని ఆలోచనతో రాజకీయ పార్టీలు పంచాయతీ సర్పంచ్ లేదా ఇతర పదవులను ఆశించే వారు కాస్త దూకుడుగా గ్రామాలలో జరిగే చిన్న పెద్ద పండగలకు తేడా లేకుండా వెళ్లడం అలాగే అనుచరులు, కార్యకర్తలను సిద్ధం చేసుకుంటున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో ధన ప్రభావం గెలుపు ఓటమిలను శాసించడంతో ఇప్పుడు కూడా తప్పదేమో అన్న ఆలోచన ఔత్సాహికుల్లో మెదులుతుంది. ఇక రిజర్వేషన్ ప్రకటిస్తే ఒక్కో పార్టీలో నుండి పార్టీకి సంబంధం లేకుండా అభ్యర్థులు పోటీకి వచ్చే అవకాశాలు




కనిపిస్తున్నాయి. ఇలా పార్టీలకతీతంగా ఆశావాహులు పోటీలో ఉంటే ఎవరికి ఎవరు మద్దతు తెలపాలనే అయోమయం నెలకొంటుంది. ఇలా కొడిమ్యాల మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వార్డులలో పోటీలో ఉండాలని ఆశావాహులు నూతన ఓటర్లను చేర్పించడం లేదా తమ వార్డుకు చెందిన ఓటర్ల పేర్లు వేరే వార్డులలో ఉంటే మార్పు చేపించే పనిలో నిమగ్నం అయ్యారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించి గ్రామాల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచే ఆశావాహులు గెలుపొందే అవకాశం ఉందా..! లేదా బిఆర్ఎస్, బిజెపి, ఇతర పార్టీల నుండి బరిలో ఉండే ఆశావాహులకు ప్రజలు మద్దతు తెలుపుతారా..! స్వతంత్ర అభ్యర్థులే ప్రజల మన్నలను పొంది గెలిచే అవకాశం ఉందా..! అనే సందేహంలో ఆశావాహులు, పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు గ్రామాల అభివృద్ధివైపు ఎదురు చూసే వారు సందేహంలో ఉన్నారు. ఏది ఏమైనా ఎవరు పోటీలో ఉన్నా గ్రామాల అభివృద్ధికి తోడ్పడి, ప్రజల వైపు నిలబడి ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తులే స్థానిక ఎన్నికలలో ప్రజల మద్దతు ఉంటుంది అనే సంభాషణలు వినిపిస్తున్నాయి.



# ముఖ్యమంత్రిని కలిసిన నరేందర్ రెడ్డి

మొదటి పేజి తురువాయి..

క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుతూ సమూలమైన మార్పులు ముఖ్యమంత్రి చేశారన్నారు.. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకై తమ వంతు సహాయా సహకారాలను అన్ని వేళల్లో అందిస్తామని నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు.

# నిఘా లోపమా? నిర్లక్ష్యమా? అస్తవ్యస్తమా?


మొదటి పేజి తురువాయి..

ప్రారంభ దశలో గ్రామాల్లో బహిరంగగానే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకొన్నది. దరఖాస్తులో మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు కొరకు సంబంధించిన లబ్దిదారులు దరఖాస్తు రూపంలో ఇచ్చారు. వారం పది రోజుల పాటు జరిగిన ఈ ప్రక్రియలో దరఖాస్తులను తీసుకొని భద్రంగా అధికారులు భద్రపరిచారు. ఇక్కడ వరకు అంతా బాగానే జరిగింది. తరువాత ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలోని వివరాలను ఆన్‌లైన్ చేయటానికి అధికారులు రంగం సిద్దం చేశారు. ఇక్కడే అసలు పొరపాటు జరిగింది. అర్హులు కానీ వారైన ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా దరఖాస్తులు అన్‌లైన్ చేయించడంలో చాలా తప్పులు జరిగినవి. ఇందులో ముఖ్యంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకంలో విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ వంటి వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయకపోవడం వలన వందలాది మంది లబ్దిదారులకు అన్యాయం జరిగిందని ప్రభాతవార్తతో వాపోతున్నారు. సమస్య గురించి సంబంధిత అధికారులను బాదితులు అడిగితే తాము ఏమీ చేయలేమని, ఎడిట్ ఆప్షన్ తమ చేతుల్లో లేదని అంటున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయించడంలో అధికారుల అలసత్వమే ఇందుకు కారణంగా తెలుస్తోందని బాదితులు బాదను వ్యక్తం చేస్తున్నారు. ఇక ఓ గ్రామంలో అయితే ఏకంగా వందలాది మంది దరఖాస్తులు కూడా గల్లంతు అయినట్లు జనం గగ్గోలు పెడతున్నా పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. ఇటీవల ముదిమాణిక్యం గ్రామానికి వచ్చిన మంత్రికి సైతం తమ బాధను వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రైవేట్ ఆపరేటర్ల ఇష్టారాజ్య ఆన్‌లైన్ నమోదే ఇందుకు కారణంగా తెలుస్తోంది. చాలా మంది లబ్దిదారుల పేర్లు గల్లంతు కావడందో ఆందోళన వ్యక్తం అవతుంది.

### ఇందిరమ్మ ఇండ్లను అన్‌లైన్‌లో నమోదు చేయలేదు

### ఆన్‌లైన్ నమోదుకు ప్రైవేట్ ఆపరేటర్లే దిక్కా?

చిగురుమామిడి మండలంలో ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల్లో వందల సంఖ్యలో అధికారుల తప్పిదం, నిర్లక్ష్యం వలన నష్టం జరిగిందని బాధితులు అంటున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇండ్లుకు సంబంధించి ఫారంలో బాక్స్‌లో టిక్ పెట్టి సబ్మిట్ చేసినప్పటికి ఆన్‌లైన్ చేసే క్రమంలో తమ పేర్లు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గల్లంతు అయినవని, దీనికి కారణం ఎవరని, తమకు న్యాయం ఎవరు చేస్తారని, ఇలా పేద ప్రజల జీవితాలతో ఆడుకునే అధికారులపై శాఖాపర చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో గల్లంతు అయి నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలని, ఎడిట్ ఆప్షన్ ఇచ్చి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ప్రైవేట్ ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేయించడం వారిపై తగిన నిఘా లేకపోవడం వెరసి అర్హులైన వారిని అనర్హులుగా ఆన్‌లైన్ వివరాలు సబ్మిట్ చేయడం వలన చాలా మందికి అన్యాయం జరిగిందని వాపోతున్నారు. గత కుటుంబ సమగ్ర సర్వే, ప్రజాపాలన, నేటి కుల సమగ్ర సర్వే వివరాలు అన్ని కూడా అన్‌లైన్ చేసింది ప్రైవేట్ ఆపరేటర్లే అని తెలిసింది.


ప్రజా పాలన దరఖాస్తు రశీదు

టిసి / వార్డ్ కోడ్: 4 | దరఖాస్తు సంఖ్య: 6/24

శ్రీ / శ్రీమతి ______ తండ్రి / భర్త పేరు: ______ గారి నుండి

మహాలక్ష్మీ పథకం: ✓ | రైతు భరోసా పథకం: ✓ | ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓

గృహ జ్యోతి పథకం: ✓ | చేయూత పథకం: ✗ | కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది.

గ్రామం / మున్సిపాలిటీ: [illegible]

వార్డు నం.: 4

మండలం: [illegible]

జిల్లా: [illegible]

తేదీ: 30/12/23

అధికారి సంతకం:

పేరు: [illegible]

హోదా: School Assistant

ముద్ర:

ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

# ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ,రాయికల్, ధర్మపురి, మున్సిపాలిటీలు ఉండగా 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు కలుపుకొని 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో సుమారు 300 ప్రైవేట్ ఆస్పత్రులు ఉండగా అందులో జగిత్యాల పట్టణంలోనే 170 నుండి 180 వరకు ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. కాగా గతంలో ఏర్పాటు చేసిన పాత ఆస్పత్రులు లో వైద్యులు నిబంధన ప్రకారమే నిర్వహిస్తున్నప్పటికీ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులు మాత్రం నిబంధన లకు విరుద్ధంగా అనుమతులు పొందడంతో పాటు ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోకుండానే పూర్తిస్థాయిలో వసతులు లేకుండానే ప్రారంభిస్తున్నారు. అంతేకాకుండా నూతన వైద్యులను ఏర్పాటు చేసుకొని వారి పేర్ల మీద ఆసుపత్రులు ప్రారంభించడం కొద్ది రోజులకే ఆ డాక్టర్లు వెళ్లిపోగా వారి పేర్ల మీదనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వారి పేర్లు బోర్డుల మీదనే ప్రదర్శిస్తూ జిల్లా వైద్యశాఖ లో వారి పేర్లనే ఉంచడం నూతనంగా నియమించుకున్న డాక్టర్ల పేర్లు పంపించకుండా అనేక ఆసుప త్రులు పాత వైద్యుల పేర్ల మీదనే నడిపిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొన్ని ఆసుపత్రులు బోర్డులు ఏర్పాటు చేయగా కొన్ని ఆసుపత్రులు ఎలాంటి ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తో పాటు మల్టీస్పెషల్టి ఆస్పత్రులంటూ స్పెషల్ రూములు ఏర్పాటు చేయడం మౌలిక వసతులు లేకపోయినా ఇష్టం వచ్చిన రీతిలో రోగుల వద్ద అధిక మొత్తంలో చికిత్సల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోగులు ఆస్పత్రులకు పోయిన వెంటనే అనేక పరీక్షలతో పాటు సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ తప్పనిసరిగా చేయించాలంటే అవసరం లేకున్నా పరీక్షలు స్కానింగ్లు చేస్తున్నారని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ఆస్పత్రుల నిర్వాహకు లు ఆర్ఎంపి పి ఎంపీల కు 50 శాతం కమిషన్ ఇస్తామని పేషెంట్లను ఆస్పత్రులకు తీసుకురావాలని



మార్కెటింగ్ వారిని ఏర్పాటు చేసి మండలాలకు గ్రామాలకు పట్టణాలకు పంపిస్తూ ఆర్.ఎం.పి పి.ఎం.పి లతో ఒప్పందాలు చేసుకుంటూ పేషెంట్ల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. పేషెంట్లు చికిత్స పూర్తయిన పిదప ఆసుపత్రుల నిర్వాహకులు అధిక మొత్తంలో బిల్లులు వేసి చెల్లించాలని వేధించడంతో రోగులు అప్పులు చేసి ఆస్పత్రులలో డబ్బులు చెల్లిస్తున్నారు.కొందరు మేనేజ్మెంట్ హాస్పిటల్ ఏర్పాటు చేసుకొని వైద్యులకు మూడు నుండి ఎనిమిది లక్షల వరకు వేతనాలు ఇస్తున్నారు. ఈ వైద్యులే ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహించాల్సి ఉండగా 10 గంటల తర్వాత ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం 12:30కే వచ్చి ప్రైవేట్ ఆస్పత్రులలో విధులు నిర్వహిస్తున్నారు. వారికి అవసరమైనప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం మళ్ళీ ప్రైవేట్ ఆస్పత్రులకు రావడం పేర్లు మాత్రం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండగా విధులు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులలో నిర్వహిస్తున్నారని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లలో అధిక మొత్తంలో డబ్బులు తీసుకోగా ఫలు ఆసుపత్రులలో సాస్రచి కిత్సలు నిర్వహించి వారి కి ఇష్టం వచ్చిన రీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆస్పత్రులలో కాంపౌండర్లు సిస్టర్లు డబ్బులు పేషెంట్ల వద్ద అధిక మొత్తంలో ఇవ్వాలని డిమా డిమాండ్ చేయడంతో చేసేది లేక పేషెంట్లు అడిగినంత ముట్ట చెపుతున్నట్లు పేషెంట్లే పేర్కొంటున్నారు. జిల్లాలో న్యూరో, పిల్లల ,ఫిజీషియన్, సర్జన్ ,ఆర్థోపెడిక్, తదితర వ్యాధులకు సంబంధించిన వైద్యులు మొదట రోగులకు చెప్పేది ఒకటి చికిత్సల అనంతరం మరో రకం చెప్పి అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్లు చేస్తున్నట్లు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొందరు వైద్యులు రోగులను భయభ్రాంతులకు కృషి చేస్తూ చాలా క్లిష్ట పరిస్థితుల్లో శాస్త్ర సికిత్యాలు చేస్తున్నామని గంటల తరబడి కష్టపడడం జరిగిందని అంటూ బిల్లులు అధిక మొత్తంలో వేయడం అంత మొత్తం డబ్బులు కడితేనే పేషెంట్లను పంపిస్తామని పేర్కొంటున్నారని పలు ఊరు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ఆస్పత్రులు ఒక ప్రాంతాల నుండి మరో ప్రాంతం మారినప్పటికీ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది ఎలాంటి అనుమతులు లేకుండానే ఆసుపత్రులు ఒక ప్రాంతాల నుండి ఇంకో ప్రాంతానికి మార్చుతూ ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం గమనార్హం. జిల్లాలో ప్రవేట్ ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధన ప్రకారం జరగకుండా అనేక అవకతవకలు నిబంధనలు వ్యతిరేకంగా నిర్వహించడం మౌలిక సదుపాయాలు లేకపోవడం వైద్యులు మారిన మళ్లీ అనుమతులు పొందకపోవడం ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోకపోవడం ఫీజు బోర్డులు ప్రదర్శించకపోవడం స్కానింగ్ ల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం కొన్ని ఆస్పత్రులలో అబార్షణాలు పాటు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ఇలా అనేక ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం , తప్పులు దొర్లినాయని తెలపడం కేసులు పెట్టడం వదిలిపెట్టడంతో మళ్లీ యధాతథంగానే ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎప్పటిలాగానే ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తు రోగుల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ఆసుపత్రి యజమానుల, తోపాటు వైద్యుల పై చట్టపకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. నిబంధనలను వ్యతిరేకిస్తే ఆసుపత్రులపై కఠిన చర్యలు ప్రమోదు జగిత్యాల జిల్లా వైద్యాధికారి ప్రతి ప్రవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలని జగిత్యాల జిల్లాలో అనేక ఆసుపత్రులు ఉన్నాయని ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులతో పాటు మేనేజ్మెంట్ వారు ఆసుపత్రులలో ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు క్వాలిఫై డాక్టర్లను ఏర్పాటు చేసుకోవాలని క్లినికల్ యాక్ట్ ప్రకారం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేషెంట్లను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చికిత్సలు చేయడంతో పాటు నిబంధన ప్రకారం డబ్బులు తీసుకోవాలని ఆస్పత్రులలో ఫైర్ సేఫ్టీ , బిల్లుల బోర్డులు, మౌలికలుఏర్పాటు చేసుకోవాలని అనవసరమైన టెస్టులు పేషెంట్ లకు రాయవద్దని అవసరం ఉంటేనే ల్యాబ్, స్కానింగ్ లు చేయించాలని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేషంట్లను సక్రమమైన వైద్యం అందించాలని రోగుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఏమైనా ఫిర్యాదులు వస్తే చట్టపకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .అలాగే ఆసుపత్రులు మార్చిన డాక్టర్లు మారిన అనుమతులు తీసుకోవాలని ఆస్పత్రి వేరే డాక్టర్ల పైన అనుమతులు తీసుకోవడం ఇతర డాక్టర్లు నిర్వహించడం చట్టపకారం నేరమని అట్టి ఆసుపత్రులపై మొదట నోటీసులు ఇచ్చి ఫైన్ విధిస్తామని అయినా మార్పు రాకపోతే ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆసుపత్రులను సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..*

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు సిఎం కప్ పోటీలలో పలు విభాగాలలో రాష్ట్రా స్థాయి కి ఎంపిక అయ్యారు. ఫూట్ బాల్ విభాగం లో 8 వ తరగతి విద్యార్థినులు మణిదీపిక, మైత్రీ , కీర్తన ,శరణ్య , హిమబిందు, జాగృతి,హంసిని లు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. అదే విధంగా బాడ్మింటన్ పోటీల్లో అద్నాన్ రహీం ,శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబరిచి హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాడ్మింటన్ పోటీలకు ఎంపిక అయ్యారు. బాస్కెట్ బాల్ విభాగం లో 9 వ తరగతి విద్యార్థిని సంజన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. కిక్ బాక్సింగ్ విభాగం లో మహేందర్,జయ్యన్, వేదంత్, సఫ్వన్ అలి, రిశ్వంత్,వినీత ,హర్షిణి లు బిలీది బాలయోగి స్పోర్ట్స్ కంప్లెక్స్ గచ్చిబౌలి లో జరిగే రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బీయ్యాల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు,మోనిక రావు అజిత,రజిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




## యువతి వివాహ నికి ఆర్థిక సహాయం

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.*

..శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమతి వారి సేవా కార్యక్రమములో భాగముగా పెంబట్ల కొనపూర్ గ్రామం కు చెందిన అంకం భూమయ్య పద్మ ల కనిష్ట పుత్రిక దివ్య వివాహము. సందర్భముగా శ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద. సేవా సమితి ద్వారా అక్షరాల పదివేలు ఆర్థిక సహాయం. అందచేశారు. ఈ కార్యక్రమం లో మానపురి శ్రీనివాస్ కోశాధికారి మాజీ పద్మ శాలి సేవా సంఘం,కొక్కుల సుదర్శన్. సంగీత శ్రీనివాస్ కోమాకుల సుదర్శన్. వేముల శంకర్ పద్మశాలి సేవా సంఘం డైరెక్టర్.జోగ మల్లేశం. మాచర్ల శంకర్. అలుసా దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణం లోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం ధ్యాన మందిరం నిర్మాణానికి టీటీడీ 10 లక్షల నిధులతో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆడువాళ లక్షమన్ , బలే శంకర్, ఆనందరావు , ప్రవీణ్ రావు , రాజేష్ ,నక్క గంగాధర్, క్రాంతి , బిక్షపతి , బలుసు సాయికుమార్ఆలయ కమిటీ



సభ్యులు నాగభూషణం, శంకర్రావు , అమర్, కొత్తపల్లి శ్రీనివాస్, గుంటి జగదీశ్వర్ , కూతురి లక్ష్మీ నరసింహారావు గౌరవ అధ్యక్షులు ఉటూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్ కాపీని అందించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాలరూరల్ ప్రభాత వార్త*



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో ఎడెల్లి మమత వైఫ్ ఆఫ్ ఈశ్వరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం కాగా వారి ఇంటిని పరిశీలించి ప్రభుత్వం నుండి 95,100 రూపాయాల ఎక్స్రేషియా ప్రొసీడింగ్ కాపీని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు కి హామీ ఇచ్చారు వెంట గ్రామ నాయకులు సురేష్ రామ్ శంకర్ భూమయ్య నర్సా రెడ్డి రాజు తిరుపతి మల్లయ్య శంకర్ రాజన్న రాజశేఖర్ చిర్ర నరేష్ రెడ్డి రాజమల్లు ఎనగందుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పట్టభద్రుల

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తాటిపర్తి రాంచంద్ర రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ దరూర్ క్యాంప్ లో గోవింద్ పల్లె చింతకుంట చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారుక్రైస్తవ సోదర సోదరీమనులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితర హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## రేచపల్లి గ్రామం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*సారంగాపూర్ ప్రభాత వార్త:*



మండలం లో రేచపల్లి గ్రామం లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండ్ర రామచంద్రా రెడ్డి,నాయకులు ఇబ్రహీం, ఆశాది రాజన్న, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్,బేర మహేష్,నరసింహ రెడ్డి,కరభుజ మల్లేశం, చర్చి పాస్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసిన పాత వి ఆర్ ఓ , వి ఆర్ ఏ లు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో పాత ఆర్ ఓ, వి ఆర్ ఏ అధికారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు గత ప్రభుత్వం వి ఆర్ ఓ, వి ఆర్ ఏ వ్యవస్థను తొలగించగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే వి ఆర్ ఏ, వి ఆర్ ఓ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని హామీ ఇచ్చింది ఇచ్చి న మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం వి ర్ ఓ, వి ఆర్ ఏ వ్యవస్థను పునరుద్ధీకరించినంద ఎకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల పట్టణంలో గోవిందు పల్లె లోని యేసు రక్తము గార్డెన్స్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం కౌన్సిలర్ బొడ్ల జగదీష్ భిక్షపతి పట్టణ నాయకులూ యూత్ నాయకులు చర్చి పాస్టర్ లాజరస్ భక్తులు తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు



## దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు ఎనలేనివి

### - ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

*కొనరావుపేట, ప్రభాతవార్త.*



దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు ఎనలేనివని బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను కొనరావుపేట మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా వాజ్‌పేయి చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. దేశ ప్రధానిగా వాజ్‌పేయి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిన్నా అనిల్, ఆకుల నాగరాజు, మ్యాకల ప్రదీప్, గంగాధర్, పవన్ తదితరులున్నారు.

**పబ్లిక్ నోటీసు**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్), భారత కంపెనీల చట్టం, 1913 కింద పొందుపరచబడిన ఒక కంపెనీ, జమ్మికుంట గ్రామములోని సర్వే నెంబర్ 662/D/A లో వున్న 897.97 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలాన్ని లీజుకు తీసుకోవాలని భావిస్తోంది. ఇట్టి ఆస్తికి తూర్పున R&B రోడ్, పశ్చిమాన లీజరు యొక్క భూమి, దక్షిణాన తరిపెల్లి శంకర్ భూమి, ఉత్తరాన లీజర్ యొక్క భూమి. ఆస్తి యొక్క పట్టాదారు ఎడ్ల శ్రీనివాస్, ఇంటి నెం. 7-32 నివాసం, వావిలాల గ్రామం, జమ్మికుంట మండలం, కరీంనగర్ జిల్లా, బి.పి.సి.ఎల్ కి 20 సంవత్సరాల కాలానికి ప్లాట్‌ను లీజుకు అందిస్తోంది. ఎడ్ల శ్రీనివాస్ కాకుడా ఎవరైన పేర్కొన్న ఆస్తిపై ఏదైనా హక్కు లేదా క్లెయిమ్ కలిగి ఉన్న ఎవరైనా ఈ ప్రచురణ తేది నుండి 10 రోజులలోపు క్రింద అందించిన చిరునామాలో బి.పి.సి.ఎల్ కి తెలియజేయవలసిందిగా అభ్యర్థించబడింది.

**టెరిటరీ మేనేజర్,**
BPCL రిటైల్ టెరిటరీ కార్యాలయం, ఇంటి నెం. 6-136/1 & 2, [illegible]

# పేద కుటుంబానికి వచ్చిన పెద్ద కష్టం

**ఎడారి దేశంలో అస్తమించిన అశోక్ దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లాపూర్ వాసి మృతి**

**మృతదేహంను స్వగ్రామానికి త్వరగా తెప్పించాలని కుటుంబ సభ్యుల వేడుకోలు**

మల్లాపూర్ ప్రభాతవార్త :

అసలే రెక్కాడితే గాని డొక్కాడని దయనీయ కుటుంబ పరిస్థితి. గల్ఫ్ దేశం వెళ్లి నాలుగు పైసలు సంపాదించుకొని సంకల్పంతో వెళ్లిన ఓ గల్ఫ్ జీవి అక్కడ జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ (45) అనే వ్యక్తి వృత్తిరీత్యా గ్రామంలో వడ్రంగి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇక్కడ సక్రమంగా పనులు లేక గల్ఫ్ దేశమైన దుబాయిలో ధర్వేజ్ కంపెనీలో కూలీ పనులు చేయడానికి గత మూడు నెల క్రితం స్వగ్రామం విడిచి గల్ఫ్ దేశం వెళ్లాడు. గత పది రోజుల క్రితం దుబాయ్ లో జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల రెండు రోజులు అక్కడే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చావుతో పోరాడి తుది శ్వాస విడిచాడు. కుటుంబానికి పెద్ద దిక్కు గా ఉన్న అశోక్ మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలత చెందారు. మృతునికి భార్య లక్ష్మి తో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అసలే నిరుపేద కుటుంబం కావడంతో బీడీలు చేస్తూనే



కుటుంబాన్ని పోషిస్తుంది. ఒక్కసారిగా కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో విషాదం నెలకొంది. అశోక్ మృతదేహంలో స్వగ్రామానికి త్వరగా రప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు. పేద కుటుంబానికి ఎవరైనా దాతలు స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు స్పందించి 9676518790 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.




# ఘనంగా అయ్యప్ప పడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ లో గల కొత్త సునీల్ స్వామి ఇంట్లో అయ్యప్ప 18 మెట్ల పడిపూజను కపిల్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలకు కేరళ పద్ధతిలో తాంత్రిక పూజలు నిర్వహించి, పంచామృత, ఫల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పై పదినిమిట్టాంబడి వెలిగించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త సురేష్, సుధీర్, గురుస్వాములు జక్కుల ప్రసాద్, గడ్డం మధు, గుడిసె కోటేష్, చరణ్, కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు, అన్నం అనిల్, తిరుమల గంగాధర్, పుప్పాల ప్రభాకర్ పాల్గొన్నారు

# అష్టదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో జనవరి 1నుండి జనవరి 7వరకు కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనములో శృంగేరి పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించనున్న "అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము" ఆహ్వాన కరపత్రాలను స్థానిక వాసవి కళ్యాణ భవనములో ఆవిష్కరించారు. పట్టణ ప్రజలు పాల్గొని అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞములో విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు. లోక కళ్యాణాన్ని కోరే మన పురాణ విజ్ఞానం మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత. పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారి ద్వారా మారబోవుచున్నది. ఒక్క పురాణ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం. ఎన్నో జన్మల పుణ్య ఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవా

పటంలోని వలు చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చిలో ఫాదర్స్ ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు



తెలిపారు. కోరుట్ల పట్టణంలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమే క్రిస్మస్ అని ఏసుక్రీస్తు సర్వ మానవాళి శాంతి సౌభ్రాతృత్వాలను కోరుకున్నారని నేడు ప్రజలందరూ కూడా శాంతి ప్రేమ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్ లతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ చిలువేరి విజయ్ క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్పేయి జన్మదిన వేడుకలు

మెట్పల్లి అర్బన్ ప్రభాత వా

బిజెపి పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపాయి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది .అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సేవలను వివరించడం జరిగింది నేషనల్ హైవేలు కానీ ఉపాధి హామీ పథకం కానీ కార్గిల్ యుద్ధం .అణు పరీక్షలు మరిఇంకా ఎన్నో పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా చూసిన గొప్ప మహనీయుడు అటల్ అటల్ బిహారీ వాజ్పేయి అని గుర్తు చేసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివం ,బీజేవైఎం రాష్ట్ర కార్యకర్త సభ్యులు దోనికెల నవీన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేటి విజయ్ తప్పెట రజిని చింతల శ్రీకర్ గౌడ్ తోకల సత్యనారాయణ జుంగుల అనిల్ గౌడ్ బొడ్ల నాగేష్ ,కలాలి రాజిరెడ్డి బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, తునికి వేణుగోపాల్, కొండ్లెపు శ్రీనివాస్, మర్రి నందకిషోర్ , భాస్కర్,బొడ్ల గౌతం, దండికె నరసయ్య, ఉమేష్, దత్తు క్రాంతి పాల్గొన్నారు



# కనుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

భీమారం, ప్రభాతవార్త

మండలంలోని మన్నెగూడ గ్రామంలో గల పల్ల గుట్టపై శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజలో గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారి ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావులు స్థానిక నాయకులతో అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రొసీడింగ్ అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు..

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణానికి చెందిన మద్రాస తజీబ్ ఉల్ బనాట ఉర్దూ స్కూల్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ రే.శ్ సురేష్ రెడ్డి గారి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై వేల రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫహీమ్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామాజీ పేట్ లో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు

*. రాయికల్ ప్రభాతవార్త :*



రామాజీ పేట్ గ్రామం లో మాజీ ప్రధాని,భారత రత్న అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజపేయి సేవలను స్మరించుక ున్నారు. అనంతరం సీట్ల పంపిణీ చేశారు.జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి గ్రామ మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా అటల్ బీహార్ వాజ్ పాయ్ ఎన్నో గణనీయమైన సంస్కరణలు చేపట్టి దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినారని, హిందూ ధర్మ పరిరక్షణకు దేశ భద్రతకు అనేక సంస్కరణలు చేసి గొప్ప ప్రధానిగా సేవలందించి భారతరత్నగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు,పార్టీ నాయకులు ఆర్మూరి నరేందర్(డిష్ రెడ్డి),గడ్డం మల్లారెడ్డి,చిట్యాల లక్ష్మణ్, ఇద్దం గంగారెడ్డి,నేతుల తిరుపతి,కనికరపు రాజేష్,మ్యా కల రాజేష్,పందిరి శ్రీనివాస్,బంటీ,శివ,దానవేని రాజేందర్,బొడ్డుపల్లి వరత్నాకర్, గంగ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*..ప్రభాతవార్త బీర్పూర్.*



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో పొన్నం రమేష్ గౌడ్ నూతన వాటర్ ప్లాంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపారంలో ఉన్నత స్థానానికి ఎదిగి మంచి స్థాయిలో నిలబడాలని ఆశీర్వదించారు. చిన్న తరహా పరిశ్రమల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రతి ఒక్కరు కూడా ఏ విధమైన జీవన ఉపాధి పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని యువత ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని తమ సొంత వ్యాపారాలు ప్రారంభించి ఉన్నత స్థాయికి ఎదగాలని అలాంటి వారికి తను ఎప్పుడు అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వారికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్పురి సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్జోగి రెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ బనక శంకర్, మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, మాజీ ఎంపీటీసీ రంగు లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, మాజి యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, యూత్ నాయకులు అభిలాష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ మరియు బీర్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగులకు మద్దతు తెలిపిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్

*.. ప్రభాత వార్త బీర్పూర్.*



జగిత్యాల జిల్లాలో తలపెట్టిన సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగుల ధర్నాకు బుధవారం రోజున బీర్పూర్ మండలం మరియు జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపినట్టు అధ్యక్షులు నరేందర్, బీర్పూర్ మండల యూనియన్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. ముజాఫిర్ పాషా తెలిపారు. ఈ ధర్నాకు బీర్పూర్ మండలం తరపున సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు మద్దతు గా పాల్గొన్నట్టు తెలిపారు. ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి అధ్యక్షులు క్నట్కు.నరేందర్ , గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే సకల సౌకర్యాలు కల్పించాలని ధర్నా వేదిక ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ముజాకీర్ పాష,సంద రాజేందర్ , చిగురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన ఆలయం సంఘ కాపరిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*ప్రభాత వార్త*



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపుర్ లో బుధవారం క్రిస్మస్ పండుగ రోజున కే అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆరాధన ఆలయం సంఘ కాపరి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రేమ కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకుంటారన్నారు అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నక్క సతీష్ పొడేటి శ్యామ్ నక్క వెంకటేష్ తడగొండ సంతోష్ యోబు తదితరులు పాల్గొన్నారు

## బీర్పూర్ మండలంలో ఘనంగా అటల్ బీహార్ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు.

*..ప్రభాతవార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారీ వాజపేయి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి సేవలను స్మరించుకున్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి ఆనాటి కాలంలో కృషి చేసినటువంటి రోజులను దేశానికి ప్రధానిగా అందజేసిన సేవలను స్మరించుకుంటూ సీట్ల పంపిణీ చేశారు.దేశ ప్రధానిగా అటల్ బీహార్ వాజ్ పాయ్ ఎన్నో గణనీయమైన సంస్కరణలు చేపట్టి దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినారని, హిందూ ధర్మ పరిరక్షణకు దేశ భద్రతకు అనేక సంస్కరణలు చేసి గొప్ప ప్రధానిగా సేవలందించి భారతరత్నగా నిలిచారని రెండు ఎంపీ సీట్లతో మొదలెట్టి బిజెపి పార్టీని దేశంలో అధికారంలో తీసుకురావడం కోసం కృషి చేసిన మొట్టమొదటి నాయకుడని ఇప్పుడు బిజెపి పార్టీ కేంద్రంలో వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటానికి ముఖ్య కారకులని తెలిపారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తుంగూరు గ్రామంలోని నాయకపు గూడెంలో ప్రజలకు పండ్లు, స్వీట్లు, నిత్యవసర ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాత పద్మ రమేష్, మాజీ సర్పంచ్ శిల్ప రమేష్, సీనియర్ నాయకులు ఉయ్యాల స్వామి, బండారి రవి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ మరియు నాయక గూడెం గ్రామ ప్రజలు వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*



:ప్రభుత్వ పాఠశాల లను బలపోతం చేయాలని టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్, శ్రీధర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో రాత్రి వరకు టీచర్స్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహా సభలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి అవిశ్రాంత కృషి, గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన విద్య, ప్రస్తుత ప్రభుత్వంలో కనిపిస్తున్న మార్పు ఆశవాహకంగా ఉన్నాయ న్నారు. 317 జీవో సవరణతోనే బాధితులందరికీ న్యాయం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, వివిధ రకాల బిల్లులు చెల్లించాలి, 2003 డి ఏస్ సి లో నియామకం అయినా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలాన్నారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం నికర్సుగా నిలబడి పోరాడుతున్న సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) అన్నారు. సమస్యల పరిష్కారంలో చాంపియన్‌గా ఉంటూ పోరాడే సంఘంగా ఐక్య ఉద్యమాల సారథిగా అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఎదుగుతున్నదని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నదని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు కనిపిస్తున్న దనీ, విద్యారంగంపై ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తున్నదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గత పాలకులు కామన్ స్కూల్ విధానాన్ని తెస్తామని చెప్పారు కానీ ఆచరణలో కాలేదు. ఉపాధ్యాయ ఉద్యమాల ఫలితంగా 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి టీఆర్టీని 2017లో వేశారు. 2019 నుంచి 2022 వరకు ఆ నియామకాలు జరిగాయి. ఉద్యమాల ఫలితంగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆగస్టులో పరీక్షలు నిర్వహించి అక్టోబర్‌లో నియామకాలు చేపట్టింది. ఇది అభినందనీయం. దీంతో ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత తీరింది. 20 వేల మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 37 వేల మందికిపైగా బదిలీలు జరిగాయి అని అన్నారు. మహా సభల అనంతరం జిల్లా ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులు: తిరుకోవెల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి: అంబటి భూమేశ్వర్. ఉపాధ్యక్షులు: డా. టి. శ్రీనివాస్, అయిటి సుశీల, కోశాధికారిగా ఓజ్జా శ్రీనివాస్, కార్యదర్శులుగా, పి. వి.. ప్రసాద్, గడ్డల శ్రీధర్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గాదె శ్రీనివాస్ రావు, కొండపాక స్వర్ణలత, తులసి ఆగమయ్య, ఎం డి. ఖలీద్ పాషా,ఏనుగుందుల గోపి, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరి జయంత్ కుమార్, సభ్యులుగా ఏస్. శ్రీనివాస్, బొల్లు శంకర్, కె. గణేష్ లు ఎన్నికయ్యారు. మహిళలా కమిటి సభ్యులు గా ఉషకొల శోభా రాణి, స్పోర్ట్స్ కమిటి కన్వీనర్ గా అనంటుల రవి కుమార్, సాంస్కృతిక కమిట్ సభ్యులుగా గడ్డల దామోదర్ ఎన్నికయ్యారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం

### మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

### వేములవాడ లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త: డిసెంబర్ 25:*

ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయమని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు క్రిస్మస్ సందర్భంగా వేములవాడ పట్టణంలో పాస్టర్లు మోజెస్, రాజు మరియు క్రైస్తవ సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నరు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని ఆ ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాస్ రావు, నాయకులు సలీం,థామస్, క్రైస్తవ సోదర సోదరీమణులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థనా మందిరాలను అందంగా ముస్తాబు చేయగా విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పలు కార్యక్రమాలు, సామూహిక ప్రార్థనలను చేపట్టారు. పండగవేళ మండలంలో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగాయి. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. యేసు ప్రభువు ఆదర్శాలను గౌరవించడానికి క్రిస్మస్ సంతోషకరమైన సందర్భమని క్రైస్తవులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్ పాయ్

### బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



అటల్ బిహారీ వాజ్ పాయ్ అజాత శత్రువు అని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతిని పురస్కరించుకొని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జమ్మికుంట ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి, యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు, అటల్ జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి నాయకులు కంకణాల రామారెడ్డి, దొంతుల రాజ్ కుమార్, కైలాస కోటి గణేష్, ఇటికాల స్వరూప, మోతే స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, బచ్చు శివన్న, రాకేష్ ఠాగూర్, గండికోట సమ్మయ్య, బూరుగుపల్లి రాము, శనిగారపు రవి, రేవెల్లి శ్రీనివాస్, పొనగంటి రవి, ఊడుగుల మహేందర్, రామస్వామి, శ్రీవర్తి ప్రవీణ్, కొండపర్తి ప్రవీణ్, కన్నబోయిన బద్రి, అప్పల రవీందర్, పోలు అన్నమయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, వేముల జగన్, చిట్టిమల్ల ఉపేందర్, దాసరి వెంకట నర్సయ్య, రావుల మహిపాల్, వీణవంక శివ, తాటికంటి మల్లేశం, కల్లూరి సదానందం, నిమ్మల శంకర్, మంథని అశోక్, అయిత సంతోష్, మిల్కూరి రాజు, ఆకుల పోశయ్య, గాజుల రాకేష్ పాల్గొన్నారు.

## వాజ్ పాయ్ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా కోరపల్లి హైస్కూల్ లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పాయ్ దేశంలోనే పాలక పక్షాన్ని మెదలు వంచుతూ, వారి ప్రభుత్వంలోనే విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవేన ఐలయ్య యాదవ్, కనవేన సమ్మయ్య, గుడ్ల రాజ్ కుమార్, దొంగల రవి, ఉమ్మిదేని శ్రీనివాస్, నలగాషా ఐలయ్య, పుల్లూరి రాకేష్, సుంకిశాల శ్రీధర్ రావు, పింగిలి రోహిత్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలంలోని ఎలాబాక, మామిడాల పల్లి, ఘన్ముకుల, బేతిగల్ తో పాటు తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలలో క్రీస్తు జన్మదినంను పురస్కరించుకొని కేక్ కట్ చేసి గీతాలాపన లతో సంబరాలను జరుపుకున్నారు. అనంతరం పాస్టర్స్ మాట్లాడుతూ.... ఏసు ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఆయన జీవితం అందరికి ఆదర్శ ప్రాయమన్నారు.ఆయన జన్మదినాన్ని క్రైస్తవ జన్మ దినమైన క్రిస్మస్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుకున్నారు. కాగా ఎలబాక గ్రామంలోని బేతనియ ఇవాంజికల్ మిషన్ చర్చిలో మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడు వూట్ల దేవయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మి కుంట మండలం లోని మడిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఐలోని మల్లవ్వ, మర్రి ఒదేమ్మ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ హుజూరా బాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, ఎగ్గేటి సదానందం, ఎగ్గేటి కుమారస్వామి, చెన్నవేన రమేష్, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, యువజన నాయకులు అన్నం ప్రవీణ్, బొడిగే శ్రీకాంత్, రామిడి సూర్య తేజ, తాళ్లపెల్లి అంజి, చింతల మధు, గంగారపు వెంకటేష్, చెన్నవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను విరమించుకోవాలి

### జి.యు.యస్.జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

*మెట్పల్లి అర్బన్ ప్రభుత్వ వార్తా*



కేజీబీవీ,మోడల్ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మె నేపథ్యంలో ఆ పాఠశాలల్లోకి ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను విరమించుకోవాలి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనే తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు,మానవ వనరుల కేంద్రం, యం.ఆర్. సీ , ఇతర సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారితో చర్చించి సమ్మె విరమింపజేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ.జి.యు.యస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జారుపుల గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను విరమించుకోవాలని అధికారులను కోరారు.తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనే తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారితో చర్చించి సమ్మె విరమింపజేయాలని కోరారు. వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*



వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయం 2004 - 05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం మంజునాథ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు ముచ్చటించారు. అనంతరం అందరూ కలిసి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేములవాడ కౌన్సిలర్ లు నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, చల్మెడ పీఏ కెవి మహేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్, దేవేందర్, శశికాంత్, రజిత, అమ్మాయి, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుల సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గురుకుంట్ల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా తన పూర్వ విద్యార్థులు, తోటి మిత్రులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని కుటుంబానికి రూ. 28 వేలు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి అండగా నిలబడుతుంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..
పేదవాళ్లకు చెందవలసిన ప్రభుత్వ భూమి తంగళ్ళపల్లి మండలంలో దోపిడికి గురైంది.
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి..
తంగళ్ళపల్లిలో ఆదర్శ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించి మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది,
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే..





**తంగళ్ళపల్లి,డిసెంబర్ 25, ప్రభాతవార్త..**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదర్శ క్లబ్ నూతన భవనాన్ని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు నాయకత్వం చేయాలే, వాళ్ళ స్వలాభం కొరకు దళారి తనం చేశారని మండిపడ్డారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చట్టాలను తమ చుట్టలుగా మార్చు కొని ప్రభుత్వ భూములను చెరబట్టారని ఫైర్ అయ్యారు. ఎక్కువగా భూ దోపిడీ జరిగింది తంగళ్లపల్లి మండలంలోనే అని పేర్కొన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని వెల్లడించారు. వివేకానందుదిని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తే ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టొచ్చని పిలుపునిచ్చారు.30 ఎకరాల ఎకరాల భూమి ఉంటే ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చేది భూమి లేకనే రాలేదు అని అన్నారు.పేదల భూములను రాబందుల్లాగా ఖాతాల్లోకి వేసుకున్నారు అని ఆరోపించారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గంజాయి,అక్రమ భూదందాలు విచ్చలవిడిగా పెరిగాయి అన్నారు.భూ పంపిణీ చేసింది,ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అదే రకంగా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ప్రభుత్వ భూముల సర్వేకు శ్రీకారం చుట్టారు అని అన్నారు.రైతు బంధు డబ్బులను రాబందుల్లా దోచుకున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# హైందవ ధర్మాన్ని అందరూ ముందుకు తీసుకెళ్లాలి

.. సనాతన ధర్మపరిరక్షణకు,
వేద సంప్రదాయాలు కాపాడేందుకు,
ప్రాచీన విలువలను కాపాడుకునేందుకు
ప్రతిఒక్కరూ కంకణ బదులు కావాలి.
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..





**తంగళ్ళపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త..** తంగళ్ళ పల్లి మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి లు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని అందరూ ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు, వేద సంప్రదాయాలు, ప్రాచీన విలువలను కాపాడు కునేందుకు ప్రతిఒక్కరూ కంకణ బద్దులు కావాలని కోరారు. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలు,గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు


*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

క్రిస్మస్ పర్వదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు చర్చిలలో ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని నర్మాల గ్రామంలోని హార్వెస్ట్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జననం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. చర్చ్ ఫాదర్ రత్నాకర్ ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. డిసెంబర్ 25 న ఏసుక్రీస్తు జన్మించారని, ప్రపంచ దేశాలలో ఏకైక పండుగ జరుపుకునే క్రిస్మస్ అందరి పండుగనే కానీ కొందరి పండుగ కాదన్నారు. వేడుకలలో పాస్టర్స్ రత్నాకర్, యెషయా, హిజ్కియా, సోనాదేవదాస్, యేసుదాస్, అమోస్, పాల్, స్వామి లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు.

*తంగళ్ళపల్లి,డిసెంబర్ 25,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వాజ్ పేయి జయంతి వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ వందో జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. వాజ్పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు ఇటుకల రాజు, మహేందర్, సోషల్ మీడియా కన్వీన కన్నె అరుణ్ కుమార్, అరవింద్, బాల మల్లేశం, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు..




## సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా పరిషత్ హై నెహ్రూ నగర్ విద్యార్థుల ఎంపిక

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*







పట్టణంలోని జిల్లా పరిషత్ నెహ్రూ పాఠశాల విద్యార్థులు సీఎం కప్పు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు.మండల స్థాయిలో , జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో వివిధ క్రీడాంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ హై స్కూల్ నెహ్రూ నగర్ పదవతరగతి విద్యార్థులు కే జస్వంత్ ఖో ఖో క్రీడలో వివేక్ ఫుట్ బాల్ ఎనిమిదవ తరగతి విద్యార్థిని సిహెచ్ లక్ష్మీ ప్రసన్న ఖో ఖో బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 29 , జనవరి రెండవ తేదీ వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు . పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ మరియు పాఠశాల వ్యాయామోపాధ్యాయులు, మోహియోద్దీన్ విద్యార్థినీవిద్యార్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

*తంగళ్ళపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్ ఏదూరి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు చోటును శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వేముల కిషన్,చిందం నరేష్,గ్రామస్తులు,క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## భూమికి సంబంధించిన కేసులో వ్యక్తి రిమాండ్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

భూమికి సంబంధించిన కేసులో ఒక వ్యక్తిని బుధవారం రిమాండ్ కు తరలించిన ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దోమకొండ రాజవ్వ భూమికి సంబంధించి మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కర్రే చందు కేసు పెండింగ్ లో ఉండగా దుబాయ్ వెళ్లినట్లు ఎస్సై తెలిపారు. అట్టి వ్యక్తిపై లుకౌట్ నోటీస్ జారీ చేసి దుబాయ్ నుంచి తిరిగి వచ్చే క్రమంలో హైదరాబాద్ ఎయిర్పోర్ట్ లో పట్టుకున్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా కేసులలో ఉండి కోర్టుకు హాజరు కాకుండా విదేశాలకు వెళ్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**చందుర్తి డిసెంబరు 25 ప్రభాతవార్త** చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ జలగం ముకుందరావు కు ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ జరగగా బుధవారం ముకుంద రావు ను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు, ఆయన వెంట కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు మ్యాకల ఎల్లయ్య, చిలుక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, రమేష్ రావు, రవి, లక్ష్మణ్, జలంధర్, రాజు తదితరులు ఉన్నారు.

# అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్ పాయ్

## బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** అటల్ బిహారీ వాజ్ పాయ్ అజాత శత్రువు అని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతిని పురస్కరించుకొని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జమ్మికుంట ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి, యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు, అటల్ జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి నాయకులు కంకణాల రామారెడ్డి, దొంతుల రాజ్ కుమార్, కైలాస కోటి గణేష్, ఇటికాల స్వరూప, మోతె స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, బచ్చు శివన్న, రాకేష్ ఠాగూర్, గండికోట సమ్మయ్య, బూరుగుపల్లి రాము, శనిగారపు రవి, రేవెల్లి శ్రీనివాస్, పొనగంటి రవి, ఊడుగుల మహేందర్, రామస్వామి, శ్రీవర్ధి ప్రవీణ్, కొండపర్తి ప్రవీణ్, కన్నబోయిన బద్రి, అప్పల రవీందర్, పోలు అన్నమయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, వేముల జగన్, చిట్టిమల్ల ఉపేందర్, దాసరి వెంకట నర్సయ్య, రావుల మహిపాల్, వీణవంక శివ, తాటికంటి మల్లేశం, కల్లూరి సదానందం, నిమ్మల శంకర్, మంథని అశోక్, అయిత సంతోష్, మిల్కూరి రాజు, ఆకుల పోశయ్య, గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పాయ్ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా కోరపల్లి హైస్కూల్ లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ దేశంలోనే పాలక పక్షాన్ని మెదలు వంచుతూ, వారి ప్రభుత్వంలోనే విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవేన ఐలయ్య యాదవ్, కనవేన సమ్మయ్య, గుడ్ల రాజ్ కుమార్, దొంగల రవి, ఉమ్మిదేని శ్రీనివాస్, నలగాషా ఐలయ్య, పుల్లూరి రాకేష్, సుంకిశాల శ్రీధర్ రావు, పింగిలి రోహిత్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఐలోని మల్లవ్వ, మత్రి ఒడేమ్మ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, ఎగ్గేటి సదానందం, ఎగ్గేటి కుమారస్వామి, చెన్నవేన రమేష్, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, యువజన నాయకులు అన్నం ప్రవీణ్, బొడిగే శ్రీకాంత్, రామిడి సూర్య తేజ, తాళ్లపెల్లి అంజి, చింతల మధు, గంగారపు వెంకటేష్, చెన్నవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బట్టలు పంపిణీ



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో గల మారుతి నగర్ లో క్రిస్మస్ పండగ సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ 8వ వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత 400 మంది పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. రామచందర్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

## నిఘా లోపమా? నిర్లక్ష్యమా? అస్తవ్యస్తమా ?

### ఆన్‌లైన్ నమోదుకు ప్రైవేట్ ఆపరేటర్లే దిక్కా?

### ఇష్టారాజ్యంగా ప్రజాపాలన దరఖాస్తు ఆన్‌లైన్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :**దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించలేని సందంగా మారింది చిగురుమామిడి మండల ప్రజల వెతలు. ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంతో పేదప్రజల్లో నిండిన సంతోషాన్ని కొద్ది రోజుల్లోనే ఆవిరి చేసింది. ప్రారంభ దశలో గ్రామాల్లో బహిరంగగానే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నది. దరఖాస్తుల్లో మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు కొరకు సంబంధించిన లబ్దిదారులు దరఖాస్తు రూపంలో ఇచ్చారు. వారం పది రోజుల పాటు జరిగిన ఈ ప్రక్రియలో దరఖాస్తులను తీసుకొని భద్రంగా అధికారులు భద్రపరిచారు. ఇక్కడ వరకు అంతా బాగానే జరిగింది. తరువాత ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలోని వివరాలను ఆన్‌లైన్ చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇక్కడే అసలు పొరపాటు జరిగింది. అర్హులు కానీ వారైన ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా దరఖాస్తులు అన్‌లైన్ చేయించడంలో చాలా తప్పులు జరిగినవి. ఇందులో ముఖ్యంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకంలో విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ వంటి వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయకపోవడం వలన వందలాది మంది లబ్దిదారులకు అన్యాయం జరిగిందని ప్రభాతవార్తతో వాపోతున్నారు. సమస్య గురించి సంబంధిత అధికారులను బాదితులు అడిగితే తాము ఏమీ చేయలేమని, ఎడిట్ ఆప్షన్ తమ చేతుల్లో లేదని అంటున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయించడంలో అధికారుల అలసత్వమే ఇందుకు కారణంగా తెలుస్తోందని బాదితులు బాదను వ్యక్తం చేస్తున్నారు. ఇక ఓ గ్రామంలో అయితే ఏకంగా వందలాది మంది దరఖాస్తులు కూడా గల్లంతు అయినట్లు జనం గగ్గోలు పెడతున్నా పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. ఇటీవల ముదిమాణిక్యం గ్రామానికి వచ్చిన మంత్రికి సైతం తమ బాధను వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రైవేట్ ఆపరేటర్ల ఇష్టారాజ్య ఆన్‌లైన్ నమోదే ఇందుకు కారణంగా తెలుస్తోంది. చాలా మంది లబ్దిదారుల పేర్లు గల్లంతు కావడంతో ఆందోళన వ్యక్తం అవతుంది.

## కమలాపూర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. క్రైస్తవ సంఘంతో కలిసి కేక్ కట్ చేసి కమలాపూర్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, కరుణ, ప్రేమను పెంపొందించే యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని ప్రణవ్ ఉద్ఘాటించారు. ఈ బోధనలు నేటికీ మానవాళికి మార్గనిర్దేశం చేసున్నాయని, మనకు ధర్మమార్గాన్ని చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ కమలాపూర్ మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం, సమానత్వం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెడులో మహిళ అపహరణ యత్నం

**కమలాపూర్, ప్రభాత వార్త:** డిసెంబర్ 24, 2024న మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో గుండేడు గ్రామానికి చెందిన జక్కుల మమత (36) అనే మహిళ ఒంటరిగా ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన మేకల కనకయ్య (55) అనే వ్యక్తి ఆమెను పట్టుకున్నాడు. చేయి చేసి ఆమెను ప్రభుత్వ పాఠశాల భవనంలోకి లాగేందుకు ప్రయత్నించాడు. మమత బిగ్గరగా అరుస్తూ, బాటసారులను అప్రమత్తం చేయగా వారు ఆమెకు సహాయం చేశారు. కనకయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై మమత సోదరుడు జక్కుల విజేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. ఎస్ఐ వీరభద్రరావు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ జయంతి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. మాజీ ప్రధాని అటల్ జీ ఈ దేశానికి అందించిన సేవలు అనిర్వచనీయం అని, అణు పరీక్షలు నిర్వహించి శత్రు దేశాలకు వణుకు పుట్టేలా చేశారని, ఆయన యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్తలు నిమగ్నం కావాలని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైళ్ల వెంకట రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు తూర్పాటి రాజు, వొడ్నాల విజయ్, సీనియర్ నాయకులు మంచికట్ల సదానందం, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, మొలుగురి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, అంకతి వాసు, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవ రెడ్డి, వివిధ మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, గంట సంపత్, వొడ్నాల చంద్రిక, ఆదర్శ రైతు గూడూరి మల్లారెడ్డి, ముచ్చ సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, బూత్ అధ్యక్షులు అపరాధ రమణ, మొలుగూరి రాజు, తాళ్లపల్లి దేవేంద్ర, మొలుగురి అపర్ణ, స్వర్ణలత, కుసుమ సమ్మయ్య, హరీష్, విక్రమ్, బొడ్డు మహేష్, గోవిందుల అజయ్, మండల నాయకులు మత్రి రవీందర్, గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు పాహెల్



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలకు హుజురాబాద్ పట్టణానికి చెందిన బి. పాహెల్ ఎంపికయింది. హుజురాబాద్ పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలో చదువుతున్న పాహెల్ ఈనెల 12 నుండి 16 వరకు జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని ఎస్జీఎఫ్ కన్వీనర్ పిడి సొల్లు సారయ్య తెలిపారు. ఈనెల 27 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సిఎం కప్ టోర్నమెంట్ లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. అలాగే హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ కు చెందిన అంజలి రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి ఎంపికైందని కార్యదర్శి సారయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎంఈవో తూర్పాటి సునీత, ప్రధానోపాధ్యాయురాలు తిరుమల తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## తోటి మిత్రుల సహాయం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గురుకుంట్ల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా తన పూర్వ విద్యార్థులు, తోటి మిత్రులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని కుటుంబానికి రూ. 28 వేలు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని ఎలాబాక, మామిడాల పల్లి, ఘన్ముకుల, బేతిగల్ తో పాటు తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలలో క్రీస్తు జన్మదినంను పురస్కరించుకొని కేక్ కట్ చేసి గీతాలాపన లతో సంబరాలను జరుపుకున్నారు. అనంతరం పాస్టర్స్ మాట్లాడుతూ.... ఏసు ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఆయన జీవితం అందరికి ఆదర్శ ప్రాయమన్నారు.ఆయన జన్మదినాన్ని క్రైస్తవ జన్మ దినమైన క్రిస్మస్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకున్నారు. కాగా ఎలబాక గ్రామంలోని బేతనియ ఇవాంజికల్ మిషన్ చర్చిలో మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడు పూట్ల దేవయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

# భారత జాతి గర్వించదగిన నేత వాజ్ పాయి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భారత జాతి గర్వించదగిన నేత అటల్ బిహారీ వాజ్ పాయ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. మాజీ ప్రధాని, భారతరత్న వాజ్ పాయ్ శతజయంతి, సుపరిపాలన దినోత్సవ వేడుకలను బుధవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కార్యాలయంలో వాజ్ పాయ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ దేశ చరిత్రలో నిలిచిపోయిన గొప్ప మహనీయుడన్నారు. దేశ ప్రధానిగా వాజ్ పాయ్ దూర దృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. ముఖ్యంగా భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు, యుద్ధతంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడన్నారు. దేశానికి సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు వాజ్ పాయ్ అని, తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన గొప్ప దేశభక్తుడన్నారు. .ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయిని మల్లేశం, ఎర్రబెల్లి సంపత్ రావు, కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డి, కొలగని శ్రీనివాస్ , వైద్య రామానుజం , జాన పట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, శ్రవణ్, రాగి సత్యనారాయణ, సోమిడి వేణు, శివ, శ్రీనివాస్, తణుకు సాయి, నవీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్కల లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్ది, మాన కొండూర్, గంగిపల్లి,లింగాపూర్, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల పలు గ్రామాలలో బుధవా రం క్రిస్మస్ వేడుకలను క్రిస్టి యన్ సో దరులు ఘనంగా నిర్వహిం చుకున్నా రు. కొండపలకల చర్చిలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టా రు. పేద క్రిస్టియన్ కుటుంబాలకు పాస్టర్ జయరాజ్ దుస్తులను పంపిణీ చేపట్టారు. ఏసుప్రభు ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వేడుకున్నా రు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకల్లో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నారులతో ,పాస్ట్రేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు.క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవ.ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్,కోశాధికారి నెల్సన్,కమిటీ సభ్యుడు కాల్వ వినయ్ కుమార్,రేఖా ఫ్రాన్సిస్,సాగర్,ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా వెలిశాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిశాల రాజేందర్ రావు జన్మదినవేడుకలు తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, మాజీ వైస్ ఎం పీ పీ కాంగ్రెస్ నాయకులు తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, ఎస్ ఎల్ గౌడ్, మాచర్ల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఎల్ యం డి కాలనీలో గల శ్రీ తాపాలా లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి,కేకు కట్ చేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మోరపల్లి రమణారెడ్డి, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు సంయుక్త మాట్లాడుతూ వెలిశాల రాజేందర్ రావు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల సంతోషం గా ఉండాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మేడి అంజయ్య, మధు, తూముల శ్రీనివాస్, పోలు రాము, రమేష్, చింతల లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపిటిసి బండారి రమేష్, ఆశిక్ పాషా, పొట్టు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాజ్ పాయ్ జయంతి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతిని పురస్కరించుకొని బుధవారం ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ భారతరత్న , మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు, తన చివరి శ్వాస వరకు దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు, నిష్కలంకుడు , కర్మజీవి , అజాత శత్రువు , భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డివిజన్ పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గడప భాస్కర్, గాండ్ల నరేష్, కే రామన్న, బండారి రవీం దర్, చుక్క రాజు, శ్రావణ్, భాస్కర్, చారి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నారుమడిలో పందుల స్వైరవిహారం



**శంకరపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కేశవ పట్నం గ్రామంలోని పందుల పెంపకం దారులు నిర్లక్ష్యంగా వదులుతున్నారు, గ్రామ వీధుల్లోకి విచ్చలవిడిగా సంచరిస్తూ వరి నార్లు, ఇళ్ళ చుట్టూ తిరుగుతూ అపరిశుభ్రంగా చేస్తుండడంతో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపించారు. కేశవపట్నం లోని ఇమ్మాన్యుయేలు చర్చి సమీపంలోని పందుల పెంపకం దారులు తమ పందులను నిర్లక్ష్యంగా వదిలేయడంతో నారుమడులు తొక్కి ధ్వంసం చేస్తూ రైతులకు వేలాది రూపాయల పెట్టుబడికి అపార నష్టం కలిగించడమే కాకుండా ఇం డ్లచుట్టూ తిరుగుతూ బురద గుంటలను తోడుతూ దుర్గం ధం వ్యాపించడానికి కారణమవుతున్నాయి. దీంతో సమీప నివాసులకు విష జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సదరు పందుల పెంపకం దారులపై తగిన చర్యలు తీసుకొని రైతులకు నష్టాన్ని నివారించాలని కోరుతున్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**శంకరపట్నం ప్రభాతవార్త :**మండలంలోని కన్నాపూర్ గ్రామనికి చెందిన వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చెందాడు వివరాలలోనికి వెళితే శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన నూనె భూమయ్య 80సం. బాతురూముకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో అతని భార్య నూనె కనుకమ్మ బాతురూముకు వెళ్ళి చూసేసరికి తనభర్త బాతురూముకు ఉన్న కొండికి తనదోతితో ఉరివేసుకొని మృతి చెందాడని మృతుడికి నడుము నొప్పి మరియు కడుపు నొప్పి బాధ భరించలేక ఉరివేసుకొని చనిపోయినాడని మృతుడి భార్య నూనె కనకమ్మ ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు

కరీంనగర్ వార్త

## మాజీ ప్రధాని వాజ్ పాయి జయంతి వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలం కేంద్రంలో మాజీ ప్రధాని భారత రత్న, అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతి వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి నాయకులు పండ్ల పంపిణీ చేపట్టారు. దేశాభివృద్ధికి బాటలు పరిచి, ప్రపంచానికి భారత్ శక్తిని చూపించిన మహనీయుడి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు భాస్కరాచారి, మండల నాయకులు లక్షణాచారి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శులు నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, కిసాన్ మోర్చ ఈస్ట్ జోన్ అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, నాయకులు మీసా రమణయ్య, మంద శ్రీనివాస్, రామినేని ప్రవీణ్, సీత నర్సయ్య, వైద వైదిక రావు, పాకాల దేవేందర్ రెడ్డి, మీసా రాజేష్, బండపల్లి అనిల్, ముదం రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డెయిరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మానకొండూర్, ప్రభాతవార్త:** పాడి రైతులు కరీంనగర్ డెయిరి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ డెయిరి బోర్డు డైరెక్టర్, ఎంపీఐ అధ్యక్షులు పిట్టల సంపత్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో పిల్లి వనిత లక్ష్మయ్య దంపతుల కూతురు అఖిల వివాహానికి కరీంనగర్ డెయిరి ఆధ్వర్యంలో పుస్తె మట్టెలను పిట్టల సంపత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కుమారస్వామి, సంఘం డైరెక్టర్లు బాలింకి మల్లేశం, పిల్లి శ్రీనివాస్, కాశం చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి భూమయ్య, ఆకుల సంపత్, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో క్రైస్తవులు బుధవారం రోజున ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. చిరుమామిడి ఫెయిత్ లైఫ్ చర్చ్ పాస్టర్ ప్రభు దాస్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి,ఏసుక్రీస్తు బోధనలను వివరించారు. ఈ వేడుకలో క్రైస్తవ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రైస్తవుల ఆరాధ్య దైవం ఏసుక్రీస్తు చిత్ర ఆకారం లో కేక్ ప్రత్యేకంగా తయారు చేయించి కట్ చేసి ఆనందోత్సహాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. చిన్న ముల్కనూర్ లో మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో ఉన్న చర్చ్ లల్లో ప్రేమ విందు కార్యక్రమం నిర్వహించారు. ప్రేమ, శాంతి, సోదరభావం, సందేశాలను పంచుకున్న ఈ వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి.

# మల్హర్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



*మల్హర్ రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*
మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లును బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా పెద్దతుండ్ల గ్రామంలో నూతన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేరుస్తామని తెలిపారు. జిల్లా కేంద్రమైన భూపాలపల్లి కిషన్ రావు పల్లె రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని అదేవిధంగా తాడిచెర్ల డేంజర్ జోన్ ఇండ్ల సేకరణ పై అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. మండలానికి 108 వాహనాన్ని కేటాయించాలని ప్రజలు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి అతి త్వరలో మండల కేంద్రానికి 108 వాహనాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ప్రజలు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదని మంత్రి తెలిపారు.

మంత్రి పర్యటన సందర్భంగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగార్జున రావు, ఎస్సై వడ్లకొండ నరేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇప్పమొండయ్య, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మల్కా సూర్య ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బాడితల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి మరియు పార్టీ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

**పలు కుటుంబాలను పరామర్శించిన**

**మంత్రి శ్రీధర్ బాబు**



*మల్హర్ రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*
మండలంలో బుధవారం పర్యటించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గాధంపల్లి, పెద్దతుండ్ల గ్రామాలలోని వివిధ కుటుంబాలను పరామర్శించారు. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, మండల రాజబాబు తల్లి మండల నీలమ్మ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన నేపథ్యంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది అని ధైర్యం చెప్పారు. అదేవిధంగా పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు , పార్టీ మండల అద్యక్షులు బడితల రాజయ్య మరియు యువజన గ్రామా పెద్దలు బండారి నర్సింగ్ రావు కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అద్యక్షులు గడ్డం క్రాంతి, రాష్ట్ర యత్ కాంగ్రెస్ నాయకులు విలాస్ రావ్, మండల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ,వెలుపుల నరసయ్య, రాఘవచారి లోకే సుధాకర్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు మండల శ్యామ్ సుమన్, నల్లాల వెంకటేష్, దుండి స్వామి, బియ్యన్న పెద్ద ఒదలు, బండ విష్ణువర్ధన్ రెడ్డి, మంత్రి రాజ సమ్మయ్య , దొంతుల సతీష్, జోడు రాజేష్ , బియ్యని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :*
ఈనెల 27న స్టేషన్ ఘనపూర్‌లో జరిగే సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా భారీబహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జయప్రదంచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాపర్తిరాజు మాట్లాడుతూ ప్రజాఉద్యమాలకు దిక్సూచి సిపిఎం అని, దేశంలో,రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల ప్రజా పోరాటాలను నడుపుతున్న పార్టీ సిపిఎం అన్నారు. జిల్లాలో ప్రజలుఎదుర్కొంటున్న అనేకసమస్యలను గుర్తించి ఆసమస్యల పరిష్కారంకోసం నిరంతరం అనేక ప్రజా ఉద్యమాలను నడిపామన్నారు. ఇండ్లు, ఇళ్లస్థలాలు లేని పేదలకోసం భూపోరాటాలు నడుపుతున్నట్లు తెలిపారు. మూడుసంవత్సరాల నుండి జిల్లాలో నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని రాబోయేకాలంలో జిల్లా ప్రజాసమస్యల పరిష్కారంకోసం చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేసినందుకు స్టేషన్‌ఘనపూర్‌లో ఈనెల 27 28న రెండు రోజులపాటు సిపిఎం జిల్లా మూడవ మహాసభలు జరగబోతున్నాయని, ఈ సందర్భంగా 27వ తేదీన స్టేషన్‌ఘన్పూర్ గ్రామపంచాయతీ క్రీడాప్రాంగణం గ్రౌండ్ లో భారీ బహిరంగసభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగసభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్రనాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ బహిరంగసభలో వేలాదిగా జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండలకమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :*



ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు ఆయన సతీమణి వినయరాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. భారతదేశం సర్వమతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలిఅనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచశాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థనమందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటకకేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్‌రాజ్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద వార్త



## గుండెడులో మహిళ అపహరణ యత్నం

**వ్యక్తిపై కేసు నమోదు**

*కమలాపూర్, ప్రభాత వార్త:*
డిసెంబర్ 24, 2024న మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో గుండేడు గ్రామానికి చెందిన జక్కుల మమత (36) అనే మహిళ ఒంటరిగా ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన మేకల కనకయ్య (55) అనే వ్యక్తి ఆమెను పట్టుకున్నాడు. చేయి చేసి ఆమెను ప్రభుత్వ పాఠశాల భవనంలోకి లాగేందుకు ప్రయత్నించాడు. మమత బిగ్గరగా అరుస్తూ, బాటసారులను అప్రమత్తం చేయగా వారు ఆమెకు సహాయం చేశారు. కనకయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై మమత సోదరుడు జక్కుల విజేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. ఎస్ఐ వీరభద్రరావు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 400 మంది పేదలకు బట్టలు పంపిణీ చేసిన పొనగంటి శ్రీలత - సంపత్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో గల మారుతి నగర్ లో క్రిస్మస్ పండగ సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ 8వ వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత 400 మంది పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. రామచందర్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ పొనగంటి శ్రీలత పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- ఐదు సంఘాల విశ్వాసులతో ఊరేగింపు**

కొనరావుపేట, ప్రభాతవార్త.
యేసు క్రీస్తు జన్మనదినం సందర్భంగా కొనరావుపేట మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మండల కేంద్రంలో ఐదు సంఘాల విశ్వాసులతో క్రిస్మస్ సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఉదయాన్నే క్రైస్తవ సోదరులు చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు యేసు జీవిత చరిత్రను, పవిత్రతను ఈ సందర్భంగా విశ్వాసులకు వివరించారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలు మారుమోగాయి. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజారత్నం, పౌలు, విద్యానందం, యాకోబు, శేఖర్, ఫ్రాన్సిస్ తదితరులున్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

*తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహంముందు మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి జయంతి వేడుకలను బీజేపీమండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం వాజ్‌పేయి చేశారన్నారు. పల్లె, పట్టణాలకు రోడ్డుమార్గం వాజ్‌పేయి వేసిందేనని కొనియాడారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ ప్రసాద్, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, కొన్నె రాజు, రాంబ్రహ్మాచారి, శ్రీనివాస్, రాజు, వీర కుమార్, వెంకటేష్, రాజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే సైబర్ నేరాల బారీన పడకుండా ఉండవచ్చు

- చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు

- సుద్దాలలో పోలీసు మీ కోసం కార్యక్రమం

కొనరావుపేట, ప్రభాతవార్త.



పెరుగుతున్న ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసాలు రోజుకో కొత్త తరహాలో జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే వాటిని బారీన పడకుండా ఉండవచ్చని చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కొనరావుపేట మండలం సుద్దాలలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, అలా చేస్తే మీ ముబైల్‌లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్ల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## విలీన సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయం వద్ద విలీన సభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు ప్రధాన వక్తగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ ఖట్కర్ హాజరవుతారని తెలిపారు. అమరవీరుల ఆశయ సాధనకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమవుతున్నాయని, భవిష్యత్‌లో విప్లవకారులందరినీ ఐక్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ.కృష్ణ, ఎ.వెంకన్న, ఈ.నరేష్, బి.అశోక్, చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, కాదాసి లింగమూర్తి, ఎం.దుర్గయ్య, ఎం.కొమురయ్య, ఎర్ల రవి కుమార్, ఆర్.రాయమల్లు, కె.మల్లేశం తదితరులున్నారు.

## జాతీయ మాల మహానాడు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రామగుండం నియోజక వర్గ అధ్యక్షుడు మాలెం మధు, టౌన్ ప్రెసిడెంట్ పిట్టల వెంకటి, మాల సంఘం నాయకులు బొమ్మక వెంకటేశ్వర్లు, సలహాదారులు సోగాల వెంకటి, దాసరి రామస్వామి, నూకల మొండి, రాధారపు రాజమల్లయ్య, జనరల్ సెక్రటరీ నంది నగేష్, జాయింట్ సెక్రటరీ కొండకుమార్, ఎరుకల లింగమూర్తి, అందుకుల లింగయ్య, దాసరి ఎల్లయ్య, శీలం వెంకటి, నంది నరేష్, దాసరి కిష్టయ్య, కుంబాల రామరాజు, చల్లం శ్రీనివాస్ తదితరులున్నారు.

## దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు ఎనలేనివి

- ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు ఎనలేనివని బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను కొనరావుపేట మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా వాజ్‌పేయి చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. దేశ ప్రధానిగా వాజ్‌పేయి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిన్నా అనిల్, ఆకుల నాగరాజు, మ్యాకల ప్రదీప్, గంగాధర్, పవన్ తదితరులున్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- ఐదు సంఘాల విశ్వాసులతో ఊరేగింపు

కొనరావుపేట, ప్రభాతవార్త.



యేసు క్రీస్తు జన్మనదినం సందర్భంగా కొనరావుపేట మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మండల కేంద్రంలో ఐదు సంఘాల విశ్వాసులతో క్రిస్మస్ సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఉదయాన్నే క్రైస్తవ సోదరులు చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు యేసు జీవిత చరిత్రను, పవిత్రతను ఈ సందర్భంగా విశ్వాసులకు వివరించారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలు మారుమోగాయి. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రాజారత్నం, పౌలు, విద్యానందం, యాకోబు, శేఖర్, ఫ్రాన్సిస్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి, యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు, అటల్ జీ అని, దేశంలోనే పాలక పక్షాన్ని మెడలు వంచుతూ, వారి ప్రభుత్వంలోనే విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి అని పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఏడపల్లి పరశురాములు, బిజెపి మాజీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి మోర్చా మాజీ మండల అధ్యక్షులు సారంపల్లి రాజు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కళ్యాణం అనిల్, రాజూరి కిరణ్, సవనపెల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, దాసరి ప్రభాకర్, మహేష్, సురేష్, ఒటరికారి లక్ష్మి రాజ్యం, దుద్దేల మల్లేశం, గంగిపల్లి మొండయ్య లు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి పంచారు. దేశ ప్రధానిగా అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, మహావాది రామన్న, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మణ్, నరహరి, నవీన్ గౌడ్, సామారపు లావణ్య అరుణ్, మల్లేష్, మంజుల, శివ, శివరాం, మేడి రాజు, సతీష్, బూడిద రమేష్, శ్రవణ్ తదితరులున్నారు.

## నూతనంగా నియమితులైన ప్రభుత్వ న్యాయవాదులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని జిల్లా కోర్టు జిపిగా నియమితులైన శంతన్ కుమార్‌ను, మున్సిఫ్ కోర్టు ఎజిపిగా నియమితురాలైన టి.సౌజన్య పాండు రంగారావును కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. నియామకానికి కృషి చేసిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లకు లీగల్ సెల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష , లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ముస్కె రవి కుమార్, గోట్ల నరేష్ తదితరులున్నారు.

# ప్రమాదాలు జరగకుండా తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

..అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త** కరీంనగర్ నుండి రాయపట్నం వెళ్లే ప్రధాన రాష్ట్ర రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో పాటు పలు ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరుగుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి పలువురు కాంగ్రెస్ నాయకులు తీసుకురావడంతో ఆయన తక్షణమే స్పందించి చొప్పదండి మండల పరిధిలోని చొప్పదండి కొలిమికుంట తదితర గ్రామాల రోడ్డును స్వయంగా ఆయన పరిశీలించారు తక్షణమే అధికారుల కు ఫోన్ చేసి తక్షణమే రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే స్పందించ కుంటే చర్యలు తప్పు అని హెచ్చరించారు ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టాలని కోరారు . ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్,ముద్దం తిరుపతి, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్,రాజేందర్ రెడ్డి, మావురపు రాములు, పిట్టల వెంకటేష్,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, జక్కుల అనిల్, మారం శ్రీనివాస్ యాదవ్, చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, గుంటి స్వరూప,మచ్చ రమేష్, యామ తిరుపతి, బండారి ఆంజనేయులు, కనుమల్ల రాజశేఖర్, బోడిగే తిరుపతి, సోమిడి శ్రీనివాస్, గంగారాం, కళ్యానపు శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి.

ఎస్టియుటిఎస్ రాష్ట్ర కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** గత 15 రోజులుగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట తమ దీర్ఘకాలిక డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని వారి యొక్క సమ్మెను విరమింపజేయాలని ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ డిమాండ్ చేశారు . కోరుట్ల లో బుధవారం జరిగిన ఎస్టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీ ని నెరవేర్చి వారి జీవితాలకు కనీస భద్రత కల్పించాలని ఆయన కోరారు. వెంటనే వారి సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష లో ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని అన్నారు. కేజీబీవీలు, ఎంఆర్సీ లు, భవిత సెంటర్లు, డిఈఓ కార్యాలయాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని వారి సమ్మెతో చాలా కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ ఇప్పటికైనా నష్టనివారణ చర్యలు చేపట్టి వారి డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎస్టీయూ కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు నల్ల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి అన్నం మహేష్, కథలపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్ల రాజ్ కిరణ్, అడెపు రాజశేఖర్, జిల్లా నాయకులు అకీల్ అహ్మద్, రవూఫ్, సిరిపురం రాజేష్, ప్రభాకర్, నజీ ముద్దీన్ , పూర్ణచందర్, రమేష్, సంకె మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను విరమించుకోవాలి

జి.యు.యస్.జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు



**మెట్పల్లి అర్బన్ ప్రభుత్వ వార్త** కేజీబీవీ,మోడల్ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మె నేపథ్యంలో ఆ పాఠశాలల్లోకి ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యా యులను డిప్యూటేషన్‌పై పంపించాలనే ఆలోచనను విరమించు కోవాలి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలనే తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యా యులు, మానవ వనరుల కేంద్రం, యం.ఆర్. సీ , ఇతర సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారితో చర్చించి సమ్మె విరమింప జేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ.జి.యు. యస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జారుపుల గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . వారి న్యాయమైన సమస్యలపరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యా యులను డిప్యూటేషన్‌పై పంపించా లనే ఆలోచనను విరమించు కోవాలని అధికారులను కోరారు.తమ ఉద్యోగాలను క్రమబద్ధీ కరించాలనే తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వారితో చర్చించి సమ్మె విరమింపజేయాలని కోరారు. వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# క్రీడలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 25** క్రీడలలో క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని విబి కళాశాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి కె.వి.ఆర్ కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. కె.వి.ఆర్ పోటీలను ప్రారంభించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన విశిలిక మించి కె.వి.ఆర్ క్రికెట్ కప్ పోటీలకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వర్షం వలన పోటీలకు అంతరాయం ఏర్పడిందని, వర్షం తగ్గిన తర్వాత మ్యాచ్ లు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వర్షం కారణంగా క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేకపోయారని తెలిపారు. కె.వి.ఆర్ కప్ క్రికెట్ పోటీలలో మొత్తం 70 జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. క్రీడాభిమానులను అలరించే విధంగా ఈ పోటీలను నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు,నిర్వాహకులు నంద్యాల వీర బ్రహ్మ నంద రెడ్డి, గుండగోని సాయి, షేక్ జహంగీర్ బాబా, నరేందర్ యాదవ్, ఉమర్ షరీఫ్, పుట్ట రాకేష్, శివ, నల్గొండ అశోక్, ప్రసాద్, అజయ్, నందిని యాదవ్, హలీం, మొహమ్మద్ బిలాల్, సతీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, బాసీత్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## బంగారం చోరీ కేసు నమోదు

చొప్పదండి ప్రభాతవార్త

మండలం పరిధిలోనికాట్నపల్లి గ్రామానికి చెందిన గన్ను వెంకటరెడ్డి ఇంట్లో తొమ్మిదిన్నర తులాల బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు వారు అందించిన వివరాల ప్రకారము.. గన్ను వెంక రెడ్డి భార్య గన్ను రాణి ఊర్లోనే రైస్ మిల్లు నడుపుకుంటూ జీవిస్తున్నారు బుధవారం మంచిర్యాలలో తమ బంధువుల పెళ్లికి వెళ్లడానికి ఉదయం 7:30 గంటల ప్రాంతంలో గన్ను రాణి బంగారు నగలను బీరువాలనుండి తీసి తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టి ముందు రూమ్ లో బల్లపై పెట్టి ఒది తర్వాత వల్ల రైస్ మిల్లు దగ్గరకి వెళ్లి తన భర్తకు టిఫిన్ ఇచ్చి వచ్చింది .తర్వాత ఎదురింటికి వెళ్లి వచ్చి బల్ల పైన ఉన్న నగలను చూసుకునేసరికి అందులోని నాలుగు బంగారు గాజులు ఒక చంద్రహారం మొత్తం తొమ్మిదిన్నర తులాలు కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల వెతికినా కూడా దొరకలేదు వెంటనే పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## లోక రక్షకుడు అందరికీ రక్షకునిగా ఉంటాడు

..యు.ఎస్.ఎ నుండిఫాదర్ జోసెఫ్ బెల్లంకొండ ప్రవీణ్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త** లోక రక్షకుడిగా ప్రభు యేసు అందరిని రక్షిస్తాడని అమెరికాలో ఉన్న ఫాదర్ జోసెఫ్ బెల్లంకొండ ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ మేరకు గతంలో ఆయన చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఫాదర్ కర స్పాండెంట్ గా విధులు నిర్వర్తించారు క్రిస్మస్ సందర్భంగా ఆయన ఇక్కడి పాఠశాల సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానికులకు పుర ప్రముఖులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలను అందించారు ఇక్కడ వారంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కాంక్షించారు

## ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

చింతపల్లి,డిసెంబర్25,ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని వాజ్పేయి శత జయంతి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వీట్లు,పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,పిల్లి వెంకన్న, మాసని సైదులు, పరుశరాములు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్‌యాదవ్,కుందేళ చెన్నయ్య యాదవ్,బిజెవైఎం మండల అధ్యక్షులు కుందేళ శ్రీశైలం,బూత్ అధ్యక్షులు గజ్జెఅభినవ్,పాలకూర రాజు,గుండ్లపల్లి లక్ష్మణ్,జక్కుల రమేష్,బినమోని లింగం,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*చందుర్తి డిసెంబర్ 25 ప్రభాతవార్త*

చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో క్రిస్టమస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి, స్థానిక చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, మూడపల్లి, ఎన్గల్ గ్రామాల్లో చర్చిలో గాస్పెల్ ప్రేయర్ హాల్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కేకు కోసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు..భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వ మనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమన్నారు.. ప్రజలందరికి క్రిస్టమస్



శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు గసకంటి ప్రభాకర్,ఎనగంటి శంకర్, లండే తిరుపతి,గోలి నర్సింహారెడ్డి, వట్టిమల్ల రవి, బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ శ్రీనివాస్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*



యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో ఉన్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మారుతి హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగం లో చేరిన యువతి, యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం అని, భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా డ్యూటీ చేస్తూ సమాజాన్ని రక్షిస్తారని యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... రాత్రి వేళలో పట్టణంలో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని, రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్, గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్, అభ్యర్థులు రామ్ కుమార్, సాయి, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గద్దం ప్రశాంత్, చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త:*



క్రిస్మస్ పండగ సందర్భంగా వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రజ్ పల్లి లో సత్య దైవార్చనలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు.. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈనెల 27న ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘ కార్యాలయం ప్రారంభం

/జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** డిసెంబర్ 25 :వేములవాడ మొదటి బైపాస్ రోడ్డులోని మున్నూరు కాపు సత్రం ప్రక్కన గల భవనంలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ఈ నెల 27 న ఉదయం 10.00 గంటలకు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ తెలిపారు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాలలో బీసీ సాధికారిత సంఘం పక్షాన ,బీసీ ల సంక్షేమం కోసం,బీసీల సమస్యల పరిష్కారం కోసం ,బీసీ ల ఐక్యత కోసం పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు ఈ కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య తో పాటు, బీసీ సాధికారిత



సంఘాల నాయకులు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాల బీసీ సాధికారిత సంఘం నేతలు మరియు ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం నేతలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు తూపుకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేశం ఉన్నారు

## అయ్యప్ప దేవాలయంలో మండల పూజ పడి పూజ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఆలయ అధ్యక్షులు కొండ దేవయ్య

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త: డిసెంబర్ 25:** వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం మండల పూజ మహోత్సవం నిర్వ హిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పూజ సందర్భంగా గురువారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకములు, 11 గంటలకు లక్ష పుష్పార్చన, 108 అష్టోత్తర కలశ పూజ, 41 వ రోజు గణపతి హోమము, ముగింపు పూర్ణహుతి, సాయంత్రం 6:30 ని కిలకు పడిపూజ కార్యక్రమం, అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వేములవాడ పట్టణ ప్రజలు ,అయ్యప్ప స్వామి భక్తులు మండల పూజ పడి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## ఘనంగా వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలు



**చందుర్తి డిసెంబర్ 25 ప్రభాత వార్త** భారత దేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయ్ శత జయంతి ఉత్సవాలను బుధవారం చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ భారత రాజకీయ వ్యవస్థలో ప్రతిపక్షాల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు వాజపేయ్ అని గుర్తు చేశారు,అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు ప్రధాని పదవి పోతుందని తెలిసినా కూడా, కేవలం ఒకేఒక్క ఓటుతో ప్రధాని పీఠం కోల్పోయాడు గానీ, ఒక్క ఓటు కూడా అక్రమంగా ప్రభావితం చేయలేదన్నారు, అటల్ గురించి నేటి తరానికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,మోతుకూపల్లి గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, కూతురు మహేందర్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, పెరుక రంజిత్, మహేష్, మేడిశెట్టి శ్రీహరి, అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** భారత మాజీ ప్రధాని, భారతరత్న భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ముఖ్యులు అయిన అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం వేములవాడ బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి, యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు, అటల్ జీ అని, దేశంలోనే పాలక పక్షాన్ని మెడలు వంచుతూ, వారి ప్రభుత్వంలోనే విదేశాంగ మంత్రిగా పనిచేసిన వ్యక్తి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి అని పలువురు వక్తలు అన్నారు. వారు చూపిన మార్గంలోనే ఈరోజు నరేంద్ర మోదీ పాలన కొనసాగడం దాంట్లో భాగంగానే ఈరోజు సుపరి పాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం, పిస్సింటి హనుమన్లు, అక్కపెల్లి వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్, నామాల శేఖర్, బిల్ల కృష్ణ, నేరెళ్ల సాయి కుమార్, మామిండ్ల లక్ష్మిరాజం, రేగుల శ్రీకాంత్, జవాజి రాజశేఖర్, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య,నగేష్,రమేష్, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేములవాడలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త:*



డిసెంబర్ 25 దేశానికి ఎనలేని సేవలు చేసిన మాజీ ప్రధాని వాజ్ పాయ్ అందరికీ ఆదర్శనీయుడని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి ని పురస్కరించుకొని వేములవాడ పట్టణ బిజెపి కార్యాలయంలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాజకీయాలలో నిబద్ధతతో ఉండి పదవులను కూడా దూరం చేసి ప్రతిపక్షాల మనసును దోచుకున్న గొప్ప నాయకుడు వాజ్ పాయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, బండ మల్లేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నిరుపేద క్రైస్తవులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా

## క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.

మంథని ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పేద క్రైస్తవ మతానికి చెందిన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మంథని పట్టణంలోని ఎరుకలగూడెం బేతేలు గాస్పెల్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చి, సియేను ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏ మతానికి చెందిన వారైనా వారి వారి దైవాలను పూజిస్తారని అన్ని మతాల సారాంశం ఒకటే అన్నారు. అందరూ పాటించేది ఒకటే ఓర్పు సహనం అదేవిధంగా పదిమందికి మేలు చేయాలని ప్రతి ఒక్కరి పట్ల ఓపికతో ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో క్రైస్తవులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బేతేలు గాస్పెల్ చర్చి కు . తాళం కేటాయించి నూతన చర్చి భవనం నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని. మంథని ప్రాంతానికి వన్నె తీసుకొచ్చే విధంగా ఈ చర్చి ఉంటుందని ఆయన అన్నారు. క్రైస్తవ సోదరులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బే తేలు చర్చి పాస్టర్ ఎలీషా, డేవిడ్, కృపాకర్, నవీన్ లూకా, తో పాటు సీయోను చర్చి ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, సామ్యూల్, అంకరి కుమార్ తదితరుల పాల్గొన్నారు. చర్చి ఫాస్టర్లకు అండగా ప్రభుత్వం అండగా ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లోని చర్చి ఫాస్టార్లకు అండగా ఉంటుందని మంత్రి శ్రీదర్ బాబు అన్నారు. పట్టణం లోని బేతెలు చర్చి లో అయన రాష్ట్రంలోని చర్చి ఫాదర్ లతో జుం మాట్లాడారు. చర్చి పాస్టర్లు అంకితభావంతో పనిచేస్తారని వారికి కావలసిన అవసరాలను ప్రభుత్వం చూసుకుంటుందని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బాన య్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, శశి భూషణ్ కాచే తో పాటు పలువురు పాల్గొన్నారు.






## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంథాల దహనం

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని చౌరస్తాలో బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మనస్మూర్తి దహన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి మనుస్మృతి గ్రంధాలను దహనం చేయడం జరిగింది అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25వ తేదీన అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్మూర్తిని దహనం చేశారని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లో చీలిక తీసుకువచ్చి మతవిద్వేషాలు చెలరేగిస్తూ మత పునాదుల మీద మళ్లీ రాజ్యం ఏలాలని చూస్తుందని పార్లమెంట్ సభలో అమిత్ షా అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడడం జరిగిందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సభండవర్ణాల కు లౌకిక గణతంత్ర సార్వభౌమ సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని రాస్తే రాజ్యాంగ బద్ధంగా ఎన్నికై అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని అంటరానితనాన్ని రూపుమాపండి బ్రాహ్మణీయ సంస్క ృతిని పాతిపెట్టండి అని ఆనాడు అంబేద్కర్ ఈరోజును మనస్మూర్తి దహన దినంగా పాటిస్తూ గ్రంథాలను దహనం చేయడం జరిగిందని తెలిపారు. కులం మతం కాదు పేద ప్రజలకు కూడు గూడు గుడ్డా కావాలని ఆ దిశగా ప్రభుత్వాలు పాలన వ్యవస్థ ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ, బూడిద తిరుపతి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోర్రంకల సురేష్, ప్రజా సంఘాల నాయకులు మహేందర్, కడారి సతీష్, సామాజికవేత్త ఇరుగురాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సినిమా వాళ్లు తప్ప పేద ప్రజలు కనబడరా

కోరుట్ల టౌన్, ప్రభాతవా ర్త

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో పాటు కల్వకుంట్ల కుటుంబానికి సినిమా వాళ్లు తప్ప సామాన్య ప్రజలు కనిపించరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదిక పైనుండి ముఖ్యమంత్రిని విమర్శించడం సంజయ్ కి మతిభ్రమించింది అనడానికి నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి సంవత్స రం పూర్తయింది, ఈ సంవత్స రంలో ఏం పని చేశాడు అని సంజయ్ నిలదీయడం అవివేకమన్నారు. కల్వకుంట్ల సంజయ్ కుటుంబం వరకు తెలంగాణ ప్రజలను దోపిడీ చేశారని, కేసీఆర్ ఈ సంవత్స ర కాలంలో తెలంగాణ ప్రజల నుండి ఎమ్మెల్యే జీతం రూపంలో తీసుకున్న డబ్బులన్నీ కూడా రికవరీ చేయాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఒక దళితుడు అసెంబ్లీ స్పీకర్ గా సమాధ్యక్షుడు హోదాలో ఉండడం చూసి ఓర్వలేక అహంకారంతో అసెంబ్లీకి రావడం లేదని కానీ ఇతర జీతభత్యాలు అన్నీ కూడా తెలంగాణ ప్రజల నుండికేసీఆర్ తీసుకుంటున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రాజోజీ సదానంద చారి నేమూరి భూమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం వైస్ ప్రెసిడెంట్వసీమ్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య మేకల నరసయ్య భూస రాజేశ్వర్ సదుల వెంకటస్వామి బోయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు




మంథని వార్త

## మంథని మండలంలోని మా గ్రామాలను ఉంచండి

మంథని ప్రభాతవార్త

కొత్తగా ఏర్పాటు చేయదలచుకున్న మండలంలో మా గ్రామానికి విలీనం చేయాలని మా గ్రామాలను మంథని మండల ఉంచాలని కోరుతూ



మండలంలోని నాగారం కన్నాల విలోచవరం పోత్నార గ్రామాలకు చెందిన ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి గారు కలిసిన వారు కొత్తగా ఏర్పాటు చేయనున్న గుంజపడుగు మండలంలో మా గ్రామాలను విలీనం చేయొద్దని. మాకు మంథని మండలం తోనే అన్ని విధాలుగా సౌకర్యం ఉంటుందని వారు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయను మండలంలో ఎట్టి పరిస్థితుల గ్రామాలను విలియం చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

## బిట్టుపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని మండలంలోని బిట్టుపల్లి సీయోను ప్రార్థన మందిరంలో



బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు మహిళలు గీతాలను ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గద్దల రాజేష్, సంఘ పెద్దలు మంతెన సదయ్య, మంతెన వెంకటయ్య, మంతెన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్స వాలను స్థానిక 22వ వార్డులో బాలాజీ రోడ్, రామ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ దవఖానలో రోగులకు పండ్లు పాలు పంచుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను వారికి వివరిస్తూ స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ కౌన్సి లర్ పెండ్నె గణేష్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్ సీనియర్ నాయకులు ఇందూరి సత్యం చిరు మల్ల ధనుంజయ్ రాచమడుగు శ్రీనివాసరావు జక్కుల జగదీశ్వర్ ఇట్యాల నవీన్ కంతం ఉదయ్ ఎర్ర రాజేందర్ సాడిగా మహేష్ గుండేటి సంజీవ్ దమ్మ సంతోష్ మేకల గణేష్ పాటు నరసయ్య గజ్జి రంజిత్, గుండేటి సంజీవ్ వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవాళికి ప్రేమను, కరుణను పంచిన మహనీయుడు యేసుక్రీస్తు.. ప్రణవ్‌బాబు





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** సృష్టిలో.. మానవాళికి ప్రేమ, కరుణ, పంచిన మహానీయుడు యేసుక్రీస్తు పుట్టిన ఈ రోజు పవిత్ర క్రిస్టమస్ పండుగగా జరుపుకోవడం మనందరి అదృష్టమని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ప్రణవ్‌బాబు హుజురాబాద్ పట్టణంలోని సిఎస్ఐ, బిలివర్, కల్వరి, పెంటాకోస్ట్, చెల్పూర్ చర్చిలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, హన్మండ్లపల్లి, జమ్మికుంట, ధర్మారం చర్చిలలో ప్రణవ్‌బాబు క్రిస్టమస్ సందర్భంగా కేకులు కట్‌చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. క్రైస్తవ సొదరులు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అభివృద్ధికోసం అనేక విధాలుగా సేవలందిస్తున్నారని, క్రైస్తవ సొదరులకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని, ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ సొదరుల కోసం, ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. చెల్పూర్ చర్చి గడిచిన 20సంవత్సరాల కాలంలో 2-3 జిల్లాలకు ప్రధాన కేంద్ర బిందువు కావడం ప్రపంచ శాంతి కోసం మానవాళి మనుగడ కోసం, నిత్యం ప్రత్యేక ప్రార్థనలు జరపడం అభినందనీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటే నాకు చాలా ఇష్టమని, కుటుంబంలోని పెద్దలతో పాటు చిన్న పిల్లలు ఎంతో సంతోషంగా ఈ పండుగ జరుపుకోవడం, సంతోషకరమని ప్రణవ్‌బాబు అన్నారు. ఫాస్టర్లు జాన్‌బాబు, నవీన్ నెల్సన్, డెనియల్, డేవిడ్ కుమారస్వామి, జకేరియా, ఆనంద్, జాషువాలు ప్రణవ్‌బాబును ఆశ్వీరించారు. నియోజకవర్గంలోని పట్టణాలు, మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో క్రైస్తవ సొదరులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, సొల్లు బాబు, ప్రియాంక, శరణ్, పుష్పలత, రవికుమార్, మహేందర్, రవీందర్, జీవన్‌కుమార్, దొడ్డె సదానందం, కూతాడి రాజయ్య, సిలివేరి దయాసాగర్, సుదీర్, రాజ్‌కుమార్, ప్రసాద్‌లతో పాటు వందలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు.

# వకీలుపల్లి గనికి రోలింగ్ షీల్డ్ పురస్కారం

**- అభినందించిన ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి రెండు విభాగాలలో రోలింగ్ షీల్డ్ బహుమతులు అందుకుంది. సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన అత్యుత్తమ క్యాటగిరిలో ఎల్‌హెచ్‌డి, కంటిన్యూస్ మైనర్ విభాగాలలో బహుమతులు వచ్చాయి. కొత్తగూడెంలో జరిగిన సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం చేతుల మీదుగా ఈ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య బుధవారం ఉద్యోగులను, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, గని ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, గని మెనేజర్ రవికిరణ్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, డివైపిఎం శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ జయంతి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. మాజీ ప్రధాని అటల్ జీ ఈ దేశానికి అందించిన సేవలు అనిర్వచనీయం అని, అణు పరీక్షలు నిర్వహించి శత్రు దేశాలకు వణుకు పుట్టేలా చేశారని, ఆయన యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్తలు నిమగ్నం కావాలని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైళ్ల వెంకట రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తూర్పాటి రాజు, వొడ్నాల విజయ్, సీనియర్ నాయకులు మంచికట్ల సదానందం, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, మొలుగురి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, అంకతి వాసు, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవ రెడ్డి, వివిధ మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, గంట సంపత్, వొడ్నాల చంద్రిక, ఆదర్శ రైతు గూడూరి మల్లారెడ్డి, ముచ్చ సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, బూత్ అధ్యక్షులు అపరాధ రమణ, మొలుగూరి రాజు, తాళ్లపల్లి దేవేంద్ర, మొలుగురి అపర్ణ, స్వర్ణలత, కుసుమ సమ్మయ్య, హరీష్, విక్రమ్, బొడ్డు మహేష్, గోవిందుల అజయ్, మండల నాయకులు మర్రి రవీందర్, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి జరుపుకునే మహా వేడుక క్రిస్మస్

**- ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సర్వ మానవాళి జరుపుకునే మహా వేడుక క్రిస్మస్ పండగని పలువురు వక్తలు అన్నారు. యేసు క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరుల ఆయా చర్చిలకు చేరుకొని ఉదయాన్నే ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్లు యేసు జీవిత చరిత్రను వివరించారు. స్థానిక సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చిలో జరిగిన వేడుకల్లో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రార్థనలు మారుమోగాయి. సండే స్కూల్ చిన్నారులు, యూత్ సభ్యులు, స్త్రీ మైత్రి వారు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఎ.బ్యూలా వాట్సన్ క్రిస్మస్ కేక్ కట్ చేసి యేసు క్రీస్తు జననం విశిష్టతను వివరించారు. క్రిస్మస్ అనగా క్రీస్తును ఆరాధించడమని, దైవం భూమికి దిగి వచ్చిన రోజని, దైవం శరీరధారిగా కృప, సత్య సంపూర్ణుడుగా మానవుల మధ్య నివసించాడని తెలిపారు. యేసు క్రీస్తు జననం సకల మానవులు నెమ్మది, శాంతి, సమాధానం కలుగజేసిందని, సార్వత్రిక సంతోషాన్ని కలుగజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు బి.పూర్ణాకర్, డి.అబ్రహం, బి.దేవసహాయం, దయాకర్, సామ్యూల్ రాజ్, జ్యోతి, సుహాసిని, శిల్ప, సరిత, కాలనీ పరిసర ప్రాంత క్రైస్తవ ప్రజలు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి వచ్చిన పెద్ద కష్టం

**ఎడారి దేశంలో అస్తమించిన అశోక్**

**దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లాపూర్ వాసి మృతి మృతదేహంను స్వగ్రామానికి త్వరగా తెప్పించాలని కుటుంబ సభ్యుల వేడుకోలు**





మల్లాపూర్ ప్రభాతవార్త : అసలే రెక్కాడితే గాని డొక్కాడని దయనీయ కుటుంబ పరిస్థితి. గల్ఫ్ దేశం వెళ్లి నాలుగు పైసలు సంపాదించుకొని సంకల్పంతో వెళ్లిన ఓ గల్ఫ్ జీవి అక్కడ జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ (45) అనే వ్యక్తి వృత్తిరీత్యా గ్రామంలో వడ్రంగి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇక్కడ సక్రమంగా పనులు లేక గల్ఫ్ దేశమైన దుబాయిలో ధర్వేజ్ కంపెనీలో కూలీ పనులు చేయడానికి గత మూడు నెల క్రితం స్వగ్రామం విడిచి గల్ఫ్ దేశం వెళ్లాడు. గత పది రోజుల క్రితం దుబాయ్ లో జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల రెండు రోజులు అక్కడే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చావుతో పోరాడి తుది శ్వాస విడిచాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలత చెందారు. మృతునికి భార్య లక్ష్మి తో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అసలే నిరుపేద కుటుంబం కావడంతో బీడీలు చేస్తూనే కుటుంబాన్ని పోషిస్తుంది. ఒక్కసారిగా కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో విషాదం నెలకొంది. అశోక్ మృతదేహంలో స్వగ్రామానికి త్వరగా రప్పించాలని బాదిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు. పేద కుటుంబానికి ఎవరైనా దాతలు స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు స్పందించి 9676518790 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలకు పాహెల్



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలకు హుజురాబాద్ పట్టణానికి చెందిన బి. పాహేల్ ఎంపికయింది. హుజురాబాద్ పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలో చదువుతున్న పాహెల్ ఈనెల 12 నుండి 16 వరకు జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని ఎస్జీఎఫ్ కన్వీనర్ పిడి సొల్లు సారయ్య తెలిపారు. ఈనెల 27 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సిఎం కప్ టోర్నమెంట్ లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. అలాగే హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ కు చెందిన అంజలి రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి ఎంపికైందని కార్యదర్శి సారయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎంపీడీవో తూర్పాటి సునీత, ప్రధానోపాధ్యాయురాలు తిరుమల తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# శాత్రాజుపల్లి చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లి లో సత్య దైవార్చన ఆలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి పంబ ఆరాట్టు ఉత్సవం





**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. ప్రత్యేక పూజలు నిర్వహించి, రథయాత్రను ప్రారంభించిన.. ఒడితల ప్రణవ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అపరశబరిమలైగా విరాజిల్లుతున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మండలపూజ మహోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. స్వామి వారి రథాన్ని, ఉత్సవ మూర్తిని సప్తవర్ణపుష్పాలతో సర్వంగా సుందరంగా ఆలంకరించిన స్వర్ణరథంపై ప్రతిష్టించి, మేళాతాళాలతో.. మంగళవాయిద్యాలతో.. 200మంది మహిళ మణులతో పాటు కేరళ రాష్ట్రం త్రివేంద్రం నుండి 12మంది సభ్యులు కల్గిన నృత్య కథాకళి కళాకారులను పిలిపించి, కేరళ వస్త్రధారణతో ప్రత్యేక వేషదారణలు అలంకరించుకున్న కళాకారులు, వందలాది మంది అయ్యప్ప స్వాములు జమ్మికుంట పట్టణంలో ఏడు గంటల పాటు రథయాత్రను నిర్వహించగా, అయ్యప్ప స్వాములు " ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప " అన్న శరణుఘోషతో జమ్మికుంట పట్టణంలోని పురవీదులు మారుమ్రోగిపోయాయి. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారిని ప్రతిష్టించి, 26 వసంతాలు ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలో పట్టణ ప్రజలు ఇంటింటా అయ్యప్ప.. ఊరంతా అయ్యప్ప.. అన్న నినాదంతో స్వామి వారి స్వర్ణ రథోత్సవానికి అడుగడుగున రథానికి బిందెలతో నీళ్లు ఆరాగిస్తూ.. మంగళహారతులతో.. అయ్యప్ప స్వామికి స్వాగతం పలికారు. అర్టిసీ బస్టాండ్, గాంధీచౌక్ ప్రాంతాలలో భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. మాలలు ధరించిన కన్యాస్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గథస్వాములు, గురుస్వాములతో కలిసి సప్త వర్ణాల రంగులు చల్లుకుంటూ వారు ఆడిన ఆటలు, పాడిన పాటలు పట్టణంలో ఆబాలగోబాలాన్ని సృష్టించాయి. ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ మిశ్ర, కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, గురుస్వాములు మామిడాల మనోహర్గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి, మధు గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో రథయాత్ర శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కొనసాగింది. రథంపై ఉన్న అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని జయేందర్ గురుస్వామి, వేద పండితులు వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, అయ్యప్ప స్వామికి స్వాగతం పలికి, ఆలయ గర్బగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుష్కరిని వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై 21 మంది మాలలు ధరించిన అయ్యప్ప గురుస్వాముల జంటలతో అయ్యప్ప స్వామికి నవవిధ అభిషేకంలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణులు గురుస్వాముల ఆధ్వర్యంలో పుష్కరినిలో అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించారు. దీనితో పంబ ఆరాట్టు ఉత్సవం పరిసమాప్తమైంది. కేరళ నుండి వచ్చిన నృత్య కళాకారులు వారి వాయిద్యాలు, నృత్యాలు, వేషదారణలతో పట్టణ ప్రజలను మంత్ర ముగ్దులను చేసారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పంబ ఆరాట్టులో వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్త, మురళి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, చిని న్నంటి వెంకట్ రెడ్డి గురుస్వామి, ఒడాల శ్రీధర్ గురుస్వామి, వేణు స్వామిలతో పాటు సుమారు రెండు వేల మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 26వ తేదిన మండల పూజ ముగింపు సందర్బంగా మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు, అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి తెలిపారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రశ్నిస్తే మాపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని, ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల కోసం మేము ప్రశ్నిస్తూనే ఉంటాం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల తరపున ఆరు గ్యారెంటీల గురించి ప్రశ్నిస్తుంటే, నాపై అక్రమ కేసులు వేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, తెలంగాణ పరువు తీస్తున్నావు అని ఎద్దేవా చేశారు. గెలవక ముందు ఓడ మల్లన్న.... గెలిచిన తర్వాత బోడ మల్లన్నగా మారిపోయావు అని ఆరోపించారు. ఎన్నికల హామీలో భాగంగా మహా లక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు, ఎక్కడికి పోయిందని, రైతులకు ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల ఋణమాఫీ చేస్తామన్నారు, దానికి ఏమైందని, రైతులకు ఎకరానికి రూ. 15,000 ఇచ్చే రైతు భరోసా ఎక్కడ ఉందని అన్నారు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం అన్న మాటలు ఎక్కడికి పోయాయి, అవ్వ తాతలకు రూ. 4,000 పింఛన్ అమలు ఇంకా గుర్తుకు రాలేదని అన్నారు. వికలాంగులకు 6,000 పించన్ హామీ, చేయూత పథకం పేరుతో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు, దళితబంధు కింద ప్రతి దళితుడికి రూ. 12 లక్షలు ఇస్తామని మాటలు చెబుతూనే ఉన్నారు కానీ ఇంకా అమలు చేయలేదని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామన్న హామీ కేవలం గాలి మాటలకే పరిమితమైందని, మీ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి విర్రవీగుతున్నావు అని ఆరోపించారు. మీరు చెప్పిన ఆ మాటలు నమ్మి ఎంతో మంది జీవితాలు నాశనమయ్యాయని, అందులో 54 రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, 89 ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, 29 మంది చేనేత కార్మికులు బలవన్మరణం పాలయ్యారని, 450 కంటే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, 140 పైగా లైంగిక దాడి ఘటనలు జరిగాయని, ఇవి మీకు కన్పించలేదా అని పేర్కొన్నారు. 390 కంటే ఎక్కువ నిరసనలు జరిగాయని, 300 కంటే ఎక్కువ మంది కుక్కల దాడులకు బలయ్యారని, 1085 మంది విద్యార్థులు ఆహార విషపూతకు గురై ఆసుపత్రుల్లో చేరారని అన్నారు. ఇన్ని సమస్యల మధ్య మీరు బాధితులను ఒక్కసారి అయినా కలిసారా...? వారి గోడు విన్నారా...? ఆరు గ్యారంటీల పేరుతో లెక్కలు చెప్పడం కాదు, ప్రజల గుండెల్లో నిలవడం నేర్చుకోండని అన్నారు. నువ్వు ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం... అని కొట్లాడుతూనే ఉంటాం అని తెలిపారు.

# రక్షణ తెచ్చిన లోక రక్షకుడు యేసు



**- మానవాళి ముక్తి కొరకు మానవావతారీ అయిన దైవం**

**- ఖనిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రక్షణ తెచ్చిన లోక రక్షకుడు యేసుక్రీస్తు అని పలువురు వక్తలు అన్నారు. గోదావరిఖని పట్టణంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆయా చర్చిల్లో ఉదయాన్నే క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి సంబురాలు జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలతో మారుమోగింది. ఈ సందర్భంగా బిడిఎస్ చర్చిలో జరిగిన వేడుకల్లో పాస్టర్ డిలైట్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రసంగించారు. యేసు పుట్టుక సర్వ మానవాళికి రక్షణ అందించిందని అన్నారు. పాప పంకిలమైన మానవజాతిని రక్షించడానికి యేసు క్రీస్తు జన్మించాడని తెలిపారు. పాపాన్ని, శాపాన్ని తద్వారా వచ్చిన మరణ భయాన్ని తొలగించేందుకు క్రీస్తు అందించిన సిలువ యాగం ద్వారా రక్షణ పొంది, నిత్య జీవానికి వారసులై సదా కాలంలో క్రీస్తుతో నివసించే భాగ్యాన్ని క్రిస్మస్ మనకు అందించిందని కొనియాడారు. అనంతరం పేద క్రైస్తవ కుటుంబాలకు పిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల, సంఘ యువ విశ్వాసులు జీవన్ రెడ్డి, అభిజిత్, పాల్ దీపక్, గ్రీష్మ, సుమంత్, జాన్, హెప్సీబాతోపాటు ఐపిఎఫ్ మీడియా కో ఆర్డినేటర్ విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలపరిధి లోని 17 గ్రామాల ప్రజలకు వారి యొక్క శుభకార్యాలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, చిగురుమామిడి గ్రామానికి చెందిన యూసుఫ్ గూడా మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్ మహాలక్ష్మి పేరుతో నూతన ఫంక్షన్ హాల్ ను నిర్మించారు. బుధవారం రోజున ఇట్టి ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఫంక్షన్ హాల్స్ లేకుండా, ప్రజలు హుస్నాబాద్ లేదా తిమ్మాపూర్ ఫంక్షన్ హాల్స్ ఉపయోగించుకోవాల్సి వచ్చేదని, దీంతో అధిక ఖర్చు పెట్టవలసి వచ్చేదని చెప్పారు. ఇప్పుడు ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభం ద్వారా మండల ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించిన గుర్రం మురళిగౌడ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు గీకురు రవీందర్, వీరమల్ల శేఖర్, తాజా మాజీ గ్రామ సర్పంచ్ లు బెజ్జంకి లక్ష్మణ్, శ్రీమూర్తి రమేష్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటు మల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒరుగంటి భారతీదేవి, నాయకులు తెరాల సత్యనారాయణ, చిటు మల్ల శ్రీనివాస్, బోయిని వేణుగోపాల్, గూడెం లక్ష్మి, ఎనగంధుల లక్ష్మణ్, కాటం సంపత్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, కల్వల రాజశేఖర్ రెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. క్రైస్తవ సంఘంతో కలిసి కేక్ కట్ చేసి కమలాపూర్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, కరుణ, ప్రేమను పెంపొందించే యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని ప్రణవ్ ఉద్ఘాటించారు. ఈ బోధనలు నేటికీ మానవాళికి మార్గనిర్దేశం చేస్తున్నాయని, మనకు ధర్మమార్గాన్ని చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ కమలాపూర్ మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం, సమానత్వం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

